ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 20 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా


పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 206 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పోలీసుల అదుపులో బండి సంజయ్



## నాడు కలవని వాళ్లు
# నేడు పిలుస్తున్నారు..



**గ్రూప్-1పై కావాలనే గందరగోళం ఎందుకు చేస్తున్నారో అర్థం చేసుకోండి**

**అపోహ వీడి ఆందోళన విరమించండి**

**95 శాతం హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ మిగతా అభ్యర్థులూ తీసుకోండి: రేవంత్**

**బంగారంలాంటి అవకాశాన్ని కోల్పోవద్దు**

**గ్రూప్ 1 అభ్యర్థులకు సీఎం రేవంత్**

హైదరాబాద్, అక్టోబరు 19 గత ప్రభుత్వ హయాంలో నోటిఫికేషన్ల కోసం కలిసేందుకు వస్తే అనుమతించనివాళ్లు ఇప్పుడు అభ్యర్థులను పార్టీ కార్యాలయానికి పిలిచి మాట్లాడుతున్నారు. అశోక్ నగర్‌కు కూడా వెళుతున్నారు. మూడు రోజులుగా కొంత మంది గ్రూప్ 1 అభ్యర్థులను రెచ్చగొడుతున్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కలవని వాళ్లు ఇప్పుడు ఎందుకు ఇలా చేస్తున్నారో ఆలోచించాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఉద్దేశపూర్వకంగా గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఉద్యమ సమయంలో నిరుద్యోగులను ఉసిగొల్పి వారి ప్రాణాలు బలిగొని రాజకీయంగా లబ్ధి పొంది ఉన్నత పదవులు చేపట్టిన వాళ్లు ఇప్పుడు కొంగ జపం చేస్తున్నారని ధ్వజమెత్తారు.



## గ్రూప్-1 వాయిదా
# కుదరదు!

**నేడు ప్రభుత్వం ప్రకటించే అవకాశం**

**అభ్యర్థుల ఆందోళన నేపథ్యంలో టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రుల భేటీ**

**జీవో 29, 55లపై నిపుణులతో సంప్రదింపులు**

గ్రూప్-1 పరీక్షను వాయిదా వేయడం కుదరని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఈ మేరకు ఆదివారం కీలక ప్రకటన చేయనున్నట్లు తెలిసింది. గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళన, ప్రతిపక్షాల విమర్శలతో అధికార కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందన్న అభిప్రాయాల నేపథ్యంలో.. శనివారం పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మంత్రులతో సమావేశమయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో జరిగిన ఈ భేటీలో పొన్నంతోపాటు మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు. జీఓ 29 సారాంశం

## అనేక పథకాల పేరుతో దోచుకుని నీతులు చెబుతారా

**మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



హైదరాబాద్, అక్టోబర్ 19

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మిడియాతో మాట్లాడుతూ... కాళేశ్వరం, మిషన్ కాకతీయ, భగీరథ ఇంకా ఏవో పేర్లు చెప్పి 7 లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. 'మాకు పదేళ్ల కింద 25 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే సమస్య పరిష్కారం అయ్యేది? వాడు తలకాయ ఉండి మాట్లాడుతున్నారా. వంద అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చారు. అరె పిచ్చి కేటీఆర్..

## ప్రతి నియోజకవర్గానికి 4వేల
# ఇందిరమ్మ ఇళ్లు..

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, అక్టోబర్ 19

ఈనెల చివరి నాటికి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి తొలివిడతగా 3500 నుంచి 4వేల ఇళ్లను మంజూరు చేయబోతున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో రాష్ట్రంలో అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20లక్షల ఇళ్లకు తగ్గకుండా నిర్మిస్తామని తెలిపారు.కులాలు, మతాలు, ప్రాంతాలు, పార్టీలు, ఎలాంటి తేడా లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ఈ ప్రభుత్వ ఆశయమన్నారు. ఎలాంటి భేషజాలకు పోకుండా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన వాటా,

**గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు పటిష్ట**

# బందోబస్తు

**డీజీపీ జితేందర్**



హైదరాబాద్, అక్టోబర్ 19

గ్రూప్ -1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ డీజీపీ జితేందర్ వెల్లడించారు. పరీక్షకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలుతీసుకుంటామన్నారు.ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుం టామన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టు ఆదేశాల ప్రకారమే పరీక్షలకు జరుగుతాయని, నిరసన పేరుతో రోడ్లపైకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాలపై అభ్యంతరాలుంటే సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చని చెప్పారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయం ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని,



# లక్షల కోట్లు దోపిడీ చేసి రోడ్ల మీద పడతారా

చేసేదే చెప్పాము. మీలాగా అమలు కానీ హామీలు ఇవ్వలేదు. ఎంత కష్టం అయినా నెల మొదటి రోజే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం. కేటీఆర్, హరీష్‌కు ఏం పుట్టింది మీకు రాజకీయాలు వస్తాయా.. అసెంబ్లీ, పార్లమెంట్ లో ఓడిపోయిన బీఆర్ఎస్ వాళ్ళు వేరే దేశానికి వెళ్లి బ్రతుకుతారు అనుకున్నా.. కానీ సిగ్గు లేకుండా రోడ్ల మీద తిరుగుతున్నారు' అంటూ ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. నల్గొండలో అనారోగ్యం బారిన పడిన వారు చాలా మంది ఉన్నారని.. ఎన్నో వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎస్‌టీపీలతో సమస్య పరిష్కారం కాదని.. స్వచ్ఛమైన నీరు ఇవ్వాలని మంత్రి తెలిపారు. ఫ్లోరైడ్ కు శాశ్వత పరిష్కారం ఎస్ఎల్‌బీసీ అని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ, మూసీ శుద్ధీకరణ విషయంలో ముఖ్యమంత్రిని అభినందుస్తున్నట్లు తెలిపారు. ఒక వైపు ఎ÷–లోరైడ్, మరోవైపు కోటిన్నర మంది వాడిన నీరు నల్గొండలో పారుతోందన్నారు. గత ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీలో 5 వేల కోట్లు దోచుకుతిన్నారని మండిపడ్డారు. కేసీఆర్ కొడుకు అంటే గుర్తు పడతారు కానీ.. కేటీఆర్ అంటే ఎవరూ గుర్తు పట్టరంటూ వ్యాఖ్యలు చేశారు. అధికారం కోల్పోయినా అహం తగ్గలేదన్నారు. ప్రపంచంలో అన్ని దేశాలు తిరిగి వేల కోట్లు సంపాదించి ఎక్కడ పెట్టుకోవాలో తెలియని డబ్బులు సంపాదించారంటూ మండిపడ్డారు. కేటీఆర్.. నల్గొండ మంత్రులు రెచ్చగొడితే రెచ్చి పోరని, స్వతహాగా పౌరుషం ఉన్న వ్యక్తులమని స్పష్టం చేశారు. అసలు కేటీఆర్, హరీష్ రావులు నాయకులే కాదని అన్నారు. అన్నింటిలో భాగస్వామ్యాలు ఉన్నాయని.. నారాయణ సంస్థల్లో హరీష్‌కు వాటా ఉందని తెలిపారు. కిషన్ రెడ్డికి ఏమీ తెలియదని.. ఆయన గురించి మాట్లాడం వేస్ట్ అంటూ కామెంట్స్ చేశారు. ఆయన రాజకీయ నాయకుడు కాదన్నారు. కేటీఆర్, హరీష్ దొంగలని... అందుకే వాళ్ళ విషయాలు అందరికీ తెలియాలని మాట్లాడుతున్నానన్నారు. అమెరికా వెళ్లి ప్రభాకర్ రావును కలిసి కాళ్ళు పట్టుకుని మరీ ఇండియాకు రావొద్దని బ్రతిమిలాడినట్లు తెలిపారు. కేటీఆర్, హరీష్ రావులకు నల్గొండ వాళ్లంటే ఎందుకు అంత కోపమని ప్రశ్నించారు. 'విషం పెట్టి చంపండి, లేదంటే మేమే చచ్చి పోతాం' అంటూ వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, హరీష్ మూసీ ప్రజలను రెచ్చ గొడుతున్నారుని.. వాళ్ళ ఇంటి వద్ద ఎక్కడపడితే అక్కడ శాంతియుత పద్ధతిలో నిరసన చెబుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు.

## పోలీసుల అదుపులో బండి సంజయ్

. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చలో సచివాలయానికి పిలుపునిచ్చారు. గ్రూప్–1 అభ్యర్థులతో కలిసి సచివాలయం వైపు ర్యాలీగా బయలుదేరారు.
దీంతో ఈ ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎంను కలిసి వాస్తవాలు వివరించేందుకు వెళ్తున్నామని చెప్పారు. సచివాలయానికి వెళ్లి తీరుతామని స్పష్టం చేశారు. దీంతో పోలీసులు బండి సంజయ్‌ను అదుపులోకి తీసుకున్నారు.గ్రూప్–1 మెయిన్స్ పరీక్షల వాయిదా, జీవో 29ని రద్దు చేయాలని కోరుతూ.. ప్రిలిమ్స్ ఉత్తీర్ణులు సహా వారికి మద్దతుగా నిరుద్యోగ అభ్యర్థులు హైదరాబాద్‌లో గత కొన్ని రోజులుగా నిరసనలు చేస్తున్నారు. ఈ క్రమంలో అశోక్‌నగర్, గాంధీనగర్‌లోని వీధులన్నీ విద్యార్థులు, పోలీసులతో కిక్కిరిసిపోయాయి.

## గ్రూప్–1 మెయిన్స్ పరీక్షకు పటిష్ఠ బందోబస్తు

నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సంయమనం పాటించాలని కోరారు. సికింద్రాబాద్ ఘటనపైనా ఆందోళనలు చేయడం సరికాదన్నారు. తెలంగాణలో అక్టోబరు 21 నుంచి 31 వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు నిర్వహించనున్నట్లు డీజీపీ వెల్లడించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బందికి నివాళులర్పిస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారని, తెలంగాణకు చెందిన ఓ పోలీసు అధికారి కూడా అమరులయ్యారని తెలిపారు.

## దేశ సమగ్రతను కాపాడుకుందాం

**తెలంగాణ కేసరి, హైదరాబాద్, అక్టోబర్ 19**

దేశ సమగ్రత కోసం 34 ఏళ్ల కిందటే భారత ప్రధానిగా రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేపట్టారని, ప్రతీ ఏటా ఆయన స్ఫూర్తిని, సద్భావన యాత్రను కొనసాగిస్తూ ముందుకు వెళుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలందించిన గీతారెడ్డి సద్భావన అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయమన్నారు.

రాజకీయాల్లో పదవుల కోసం పాకులాడే వారిని చూసామని, కానీ గీతారెడ్డి 2023 ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పిన గొప్ప వ్యక్తి అన్నారు. పేదలకు మేలు జరిగేది గాంధీకుటుంబంతో మాత్రమే. గాంధీ కుటుంబం తీసుకున్న నిర్ణయాలతోనే కాంగ్రెస్ హయాంలో దేశంలో పేదలకు మేలు జరిగిందన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని, ప్రధాని పదవులను సోనియా, రాహుల్ గాంధీ త్యాగం చేశారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. పదవులను ఇతరులకు ఇచ్చి తమ దార్శకనికతను చూపిన గొప్ప వ్యక్తులని సోనియా, రాహుల్ గాంధీని కొనియాడారు. గాంధీ కుటుంబానికి, దోపిడీ చరిత్ర ఉన్న వారికి పోలికా?, మత సమరస్యాన్ని కాపాడుతూ తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

కేసీఆర్ కుటుంబానికి పక్కా దోపిడీ చరిత్ర ఉందన్నారు. నేడు నాలాలు, చెరువులు, ఆక్రమించుకున్న వారే 'హైడ్రా'ను చూసి భయపడుతున్నారని ధ్వజమెత్తారు. ఇదే హైడ్రాను బూచిగా చూపి రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని కుదేలు చేసేందుకు కొంతమంది చూస్తున్నారని ఆరోపించారు. కావాలనే కొంతమంది నేతలు హైదరాబాద్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇక నుంచి ప్రభుత్వం అలాంటి వారి భరతం పడుతుందని హెచ్చరించారు. అజీజ్‌నగర్‌లో ఇదే హరీశ్‌రావుకు ఫాంహౌస్ లేదా అని ప్రశ్నించారు. 'హైడ్రా' అనగానే కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్ బయటకు వచ్చారని.. పేదలు ఎవరైనా ఫామ్ హౌస్‌లు కట్టుకోగలరా అని రేవంత్ ప్రశ్నించారు.

మూసీ మురికిలో ఉన్న పేదలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని క్లారిటీ ఇచ్చారు. కానీ, ఆ పేదలకు మేలు జరుగుతుంటే ఓరుస్తలేరని ఫైర్ అయ్యారు. ఇప్పటికే బుల్డోజర్లను సిద్ధం చేశా.. ఎవరు అడ్డొస్తారో రండి అంటూ సీఎం సవాల్ విసిరారు. వాళ్ల ఫాంహౌస్‌లపై బోల్డోజర్లు వస్తాయనే భయంతోనే నేడు కేటీఆర్, హరీశ్‌రావు నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. తన ఇంటి ముందుకు వచ్చి చేతులు కట్టుకున్న రోజులను హరీశ్‌రావు మర్చిపోయినట్లున్నారని కౌంటర్ ఇచ్చారు. మూసీ పునరుజ్జీవం వేరు.. 'హైడ్రా' వేరు అని రేవంత్‌రెడ్డి అన్నారు.



# నాడు కలవని వాళ్లు నేడు పిలుస్తున్నారు..

ఈ విషయాన్ని యువత గుర్తించాలని కోరారు. గ్రూప్–1 అభ్యర్థులు అపోహలను విడిచి.. ఆందోళనలు విరమించాలని హితవు పలికారు. రాష్ట్ర పోలీస్ అకాడమీలో జరిగిన పోలీస్ డ్యూటీ మీట్– 2024 ముగింపు కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. "పదేళ్లుగా నోటిఫికేషన్లు రాలేదు. వచ్చిన నోటిఫికేషన్ల ప్రశ్న పత్రాలనూ పల్లీ బఠానీ మాదిరిగా పంచిపెట్టారు. అప్పుడే నిరుద్యోగ అభ్యర్థులకు అండగా నిలబడ్డాను. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేశాం. అనేక విభాగాల్లో ఖాళీల భర్తీ చేపట్టాం. తెలంగాణ వచ్చినప్పటి నుంచీ గ్రూప్–1 నోటిఫికేషన్ రాలేదు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని ఫిబ్రవరిలో నోటిఫికేషన్ ఇచ్చాం. అప్పుడే అభ్యంతరాలను ప్రభుత్వం దృష్టికి తెస్తే తగు మార్పులు చేసి నోటిఫికేషన్ ఇచ్చే వాళ్లం. ఇప్పుడు ప్రిలిమ్స్ పరీక్షలు పూర్తి చేశాం. సోమవారం నుంచి మెయిన్స్ పరీక్షలు జరగబోతున్నాయి.



ఈ సమయంలో నిబంధనలు మార్చాలంటూ కొందరు ఉద్దేశపూర్వకంగా ఆందోళనలు చేస్తున్నారు. జీవో 29 ప్రకారం విధివిధానాలు ఖరారు చేసిన తర్వాతే నోటిఫికేషన్ ఇచ్చాం. రిజర్వేషన్లు, పోస్టుల భర్తీ విషయంలో అన్ని విషయాలు పరిగణనలోకి తీసుకున్నాం. తుది పరీక్ష సమయంలో నోటిఫికేషన్‌లో మార్పులు చేస్తే కోర్టులు ఊరుకుంటాయా!?" అని ప్రశ్నించారు. ప్రజా యుద్ధ నౌక గద్దర్‌ను ప్రగతి భవన్ గేటు వద్ద నాలుగు గంటలపాటు ఎర్రటి ఎండలో నిలబెట్టిన నీచమైన చరిత్ర ఉన్నవారు ఇయ్యాల మిమ్మల్ని దగ్గరకు పిలుస్తున్నారంటే వాళ్ల కొంగ జపాన్ని అర్థం చేసుకోవాలని అభ్యర్థులకు సూచించారు. ఈరోజు మీ వద్దకు వస్తున్న వారి మాటలు నమ్మి మోసపోవద్దని, ఆనాడు కానిస్టేబుల్ కిష్టయ్య, శ్రీకాంతాచారి, వేణుగోపాల్ రెడ్డి, ఇశాన్ రెడ్డి, యాదయ్య, యాదిరెడ్డిని ఉసిగొల్పి.. వారి ప్రాణాలు బలి తీసుకుని ఉన్నత పదవులు చేపట్టారని, ఆ తర్వాత వెనక్కి తిరిగి చూడలేదని విమర్శించారు. అలాంటి వారి ఉచ్చులో పడవద్దని, ఈ ప్రభుత్వం మీ సమస్యలు పరిష్కరించేందుకు ఉందని భరోసా ఇచ్చారు.

### మీకు న్యాయం జరుగుతుంది

"నిరసన వ్యక్తం చేస్తున్న అభ్యర్థులకు చెబుతున్నా! మీకు న్యాయం జరుగుతుంది. మెయిన్స్ పరీక్షకు 31 వేలమంది అభ్యర్థుల్లో 95 శాతం మంది హాల్ టికెట్లు తీసుకున్నారు. మిగతా వారు కూడా తీసుకుని పరీక్షకు హాజరుకండి. బంగారం లాంటి అవకాశాన్ని కోల్పోవద్దు. 11 ఏళ్లు పరీక్షలు నిర్వహించాలంటూ ఆందోళనలు చేస్తే.. ఇప్పుడు వద్దని ఆందోళనలు చేస్తున్నారు. దీనిపై ఒక్కసారి ఆలోచన చేయండి. పరీక్షలు నిర్వహించడం వల్ల నాకు, నా కుటుంబానికి ఎలాంటి లాభం వచ్చేది లేదు. ఆందోళనలు విరమించి, అపోహలకు దూరంగా ఉండండి" అని హితవు పలికారు. న్యాయస్థానాలు కూడా తెలంగాణ ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహిస్తున్న పరీక్షల విధానాన్ని అంగీకరించాయని చెప్పారు. ఆందోళనలు చేస్తున్న వారిపై ఎలాంటి కేసులు నమోదు చేయవద్దని, ఉద్యోగానికి ఎంపికైన వారికి అవి అవరోధంగా మారే అవకాశం ఉంటుందని పోలీస్ అధికారులకు సూచించారు.

### పోలీసుల పనితీరుతోనే ప్రభుత్వ ప్రతిష్ఠ

పోలీసుల పనితీరుతోనే ప్రభుత్వ ప్రతిష్ఠ పెరుగుతుందని, ఏ తప్పిదం జరిగినా దానికి మచ్చ తెచ్చేదిగా మారుతుందని సీఎం రేవంత్ అన్నారు. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే పెట్టుబడులు వచ్చి రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని చెప్పారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ వచ్చే విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి వస్తుందని చెప్పారు. గ్రేహౌండ్స్‌కు చెందిన 50 ఎకరాల స్థలంలో పాఠశాల ఏర్పాటు చేస్తామని, అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రాథమిక విద్య నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్ వరకు పోలీస్ పిల్లలకు చదువు చెబుతామని వివరించారు. మొదటి దశలో 5 నుంచి 8వ తరగతి వరకు ప్రారంభించి దశలవారీగా విస్తరిస్తామని, హోం గార్డు నుంచి డీజీపీ వరకు ఎవరైనా తమ పిల్లల్ని ఈ స్కూల్‌లో చేర్పించవచ్చని చెప్పారు. దాదాపు 11 ఏళ్లపాటు పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించకపోవడంతో నైపుణ్యాన్ని వెలికి తీయలేకపోయామని, ఇకపై పతకాలు సాధించే సిబ్బందికి నగదు ప్రోత్సాహకం అందిస్తామని తెలిపారు. ప్రథమ బహుమతి సాధిస్తే రూ.5 లక్షలు, ద్వితీయ బహుమతికి రూ.3 లక్షలు, తృతీయ స్థానంలో నిలిచే వారికి రూ.1.5 లక్షలు ఇస్తామన్నారు.

# రాష్ట్రంలో రిజర్వేషన్ల రద్దుకు కుట్ర..

**హైదరాబాద్, అక్టోబరు 19 ):** రాష్ట్రంలో రిజర్వేషన్ల రద్దుకు కుట్ర జరుగుతోందని, ఇందులో భాగంగానే జీవో 29 జారీ అయ్యిందని బీజేపీ నేత, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు ఉంచుతారా? రద్దు చేస్తారా? అన్నదానిపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రూప్–1 పరీక్షను నిజాయితీగా నిర్వహించాలన్న ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. శనివారం గ్రూప్–1 అభ్యర్థులు హైదరాబాద్‌లో నిర్వహించిన చలో సచివాలయం ముట్టడి ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు. దాదాపు నాలుగు గంటల పాటు ఉద్రిక్తత మధ్య జరిగిన ర్యాలీలో బండి సంజయ్‌ని పోలీసులు అదుపులో తీసుకొని.. బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి తరలించారు. అక్కడే సంజయ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.
గూప్–1 పరీక్ష రద్దు కావాలని అభ్యర్థులెవరూ కోరుకోవడం లేదని, రీ షెడ్యూల్ చేయాలని మాత్రమే కోరుతున్నారని తెలిపారు. 'రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది అభ్యర్థులు టెన్షన్‌లో ఉన్నరు. వారు పరీక్ష రాసే పరిస్థితిలో లేరు. హైకోర్టులో 22 కేసులున్నయి. తీరా పరీక్ష రాసిన తర్వాత కోర్టు తీర్పు మరోలా వస్తే తమ కష్టం వృథా అవుతుందన్నదే అభ్యర్థుల ఆందోళన. భవిష్యత్తులో న్యాయపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకే.. పరీక్షను రీషెడ్యూల్ చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు' అని బండి సంజయ్ వివరించారు.

సోనియాగాంధీ జన్మదినం తెలంగాణ నిరుద్యోగ యువతకు బలిదినం కాబోతోందని, ఆమె జన్మదినం వరకు కాంగ్రెస్ నాయకులు ఎంతమంది నిరుద్యోగులను బలి తీసుకుంటారోనని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రూప్–1 అభ్యర్థుల మీద పోలీసులు జరిపిన లాఠీచార్జిపై రాహుల్‌గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కొంతమంది పోలీసులు హాస్టళ్లలోకి చొరబడి తమతో అరాచకంగా వ్యవహరించారని మహిళా అభ్యర్థులు తెలిపారని బండి సంజయ్ వెల్లడించారు. గర్భిణిని కూడా పోలీసులు కొట్టారన్నారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించాలని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### నన్ను అరెస్టు చేసే దమ్ము ఎవరికి ఉంది?

చలో సెక్రటేరియట్ ర్యాలీ సందర్భంగా తనను పోలీసులు అరెస్టు చేసినట్లు టీవీ చానళ్లలో వచ్చిన కథనాలపై కేంద్ర మంత్రి స్పందించారు. 'నన్ను అరెస్టు చేసే దమ్ము ఇక్కడ ఎవరికి ఉంది?' అని పేర్కొన్నారు. తనను అరెస్టు చేయలేదని,



బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి తరలించారన్నారు. కాగా, నిరుద్యోగుల ఆందోళనను విచ్ఛిన్నం చేసేందుకు బీఆర్ఎస్ భారీ కుట్ర పన్నిందని ఆరోపించారు. నిరుద్యోగులకు అండగా బీజేపీ నిర్వహించిన ర్యాలీలోకి బీఆర్ఎస్.. పథకం ప్రకారం చొరబడి విధ్వంసం సృష్టించేందుకు ప్రయత్నించిందన్నారు.
అయితే, నిరుద్యోగులు అడ్డుకోవడంతో బీఆర్ఎస్ నేతలు వెనక్కి వెళ్లిపోయారని తెలిపారు. గ్రూప్–1 వివాదంపై చర్చ కోసం సీఎం రేవంత్ తనకు ఫోన్ చేశారంటూ జరిగిన ప్రచారంలో వాస్తవం లేదని బండి సంజయ్ తెలిపారు. చర్చలకు ఎవరూ పిలువలేదన్నారు. గ్రూప్–1 అభ్యర్థులు ఒకరిద్దరు ముందుకు వస్తే, అధికారులతో మాట్లాడిస్తామని అధికారులు తనకు తెలియజేశారన్నారు. దీని గురించి అక్కడే ఉన్న అభ్యర్థులకు చెబితే.. చర్చలు అవసరం లేదని, పరీక్షను రీషెడ్యూల్ చేయాలని, జీవో 29 రద్దు చేయాలని వారు స్పష్టం చేశారని పేర్కొన్నారు.

### కేటీఆర్ యూజ్‌లెస్ ఫెలో

పేపర్ లీకేజీలు చేయడం తప్ప, గ్రూప్–1 గురించి ఏం తెలుసంటూ కేటీఆర్ తన మీద చేసిన విమర్శపై బండి సంజయ్ నిప్పులు చెరిగారు. 'ఫాల్తు రాజకీయాలు చేస్తే రోడ్లపై ఉరికిచ్చి కొడతరు. ఇంకా మీ ప్రభుత్వం ఉందనుకుంటున్నారా? యూజ్‌లెస్ ఫెలో.. పిచ్చివాగుడు వాగితే రాళ్లతో కొడతరు.. మీ భాష, అహంకారం చూసే మీ అయ్య రెస్ట్ తీసుకుంటున్నరు. థూ.. నీ బతుకేంది అని మీ పార్టీ క్యాడరే ఛీత్కరించుకుంటున్నరు. మీదో బతుకా? మీరో మనిషా? మీదో మనిషి పుట్టుకా?' అని ధ్వజమెత్తారు.

## నిరుద్యోగులేమైనా హంతకులా?

సిద్దిపేట టౌన్, అక్టోబరు 19 ( ): హక్కుల కోసం నిరసన తెలుపుతున్న నిరుద్యోగులను పోలీసులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారేమైనా ఉగ్రవాదులా? హంతకులా? వారి పట్ల ఇంత కర్కశంగా వ్యవహరించాలా? అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రిజర్వేషన్ల అమలుకు, రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తోందని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను జీవో నంబర్ 55 ప్రకారం అమలు చేశామని, రేవంత్ ప్రభుత్వం ఏర్పడ్డాక దాన్ని కాదని జీవో నంబర్ 29 తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఈ జీవో వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. సిద్దిపేటలో హరీశ్ మాట్లాడారు.



# కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ.







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 19 అక్టోబర్/ అక్షరం న్యూస్ : కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేసిన ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మరియు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్,అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆది నారాయణ మరియు భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు తో కలిసి పంపిణీ చేశారు. శనివారం ఇల్లందు క్రాస్ రోడ్ లోగల సింగరేణి గెస్ట్ హౌస్ లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గౌడ్ అన్నలకు రక్షణ కవచాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంటు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ గీత కార్మికుల రక్షణకు ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాల కిట్లు గౌడ్ అన్నలకు ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. గౌడ్ అన్నలు తమ వృత్తిలో భాగంగా తాటి చెట్లు ఎక్కుతున్న క్రమంలో ఆకస్మికంగా జరిగే ప్రమాదాల వలన చాలామంది మరణానికి, శాశ్వత అంగవైకల్యానికి గురి అవుతున్న క్రమంలో వాటిని అరికట్టడానికి ప్రభుత్వం గౌడ్ అన్నల భద్రత కోసం ప్రత్యేక దృష్టి సాధించి వారికోసం ప్రత్యేకంగా ఒక కిట్ తయారు చేయించి దానిని గౌడ్ అన్నల కులదైవం అయినటువంటి కాటమయ్య పేరు పెట్టి కాటమయ్య రక్షగా ఒక పథకం ద్వారా అందరికీ ఆ కిట్లను అందజేస్తుందన్నారు. దీనిలో భాగంగా గీత కార్మికులకు దశలవారుగా శిక్షణ ఇచ్చి, అందరికీ అందే విధంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు.

మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూరక్షక కవచం కిట్ల వల్ల కల్లు గీత కార్మికులు చెట్లపైకి వెళ్లినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని, వీటిని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, దీనిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కల్లుగీత కార్మిక సొసైటీ పరిధిలోని చెట్లపైకి ఎక్కే గీత కార్మికులందరినీ గుర్తించి వారికి రక్షక కవచ కిట్లను అందజేస్తామని తెలిపారు. కాటమయ్య రక్షక కవచం కిట్లను అందజేసిన గీత కార్మికులు వాటిని వినియోగిస్తున్నారా లేదా చూడాలని, ఈ కిట్ల వినియోగం వల్ల కలిగే లాభాలను ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో గీత కార్మికుల రక్షణ కోసం కాటమయ్య రక్షణ కవచాలు కంపెనీ కార్యక్రమం చేపట్టడంచాలా సంతోషం కరమని అన్నారు.జిల్లా లో ని రెండు పార్లమెంట్ నియోజకవర్గలా ఖమ్మం, భద్రాచలం పరిధిలో ఈరోజు 83 మందికి కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ చేపడుతున్నామన్నారు. గీత కార్మికులకు రక్షణ కోసంకోసం ప్రభుత్వం 12,000 ఖర్చు చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఇందిర, మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలపై ఆగని అత్యాచారాలు .



జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఆవేదన వ్యక్తం చేశారు.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం /19 అక్టోబర్ /అక్షరం న్యూస్: బాలికల పై అత్యాచారాల నిరోధక చట్టం (పోక్సో) క్రింద అనేక మంది నిందితులకు న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధిస్తున్నప్పటికీ, బాలికలపై అత్యాచారాలు ఆగటం లేదని, పోక్సో చట్టం దీనిని నిరోధించలేక పోతున్నదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏ.ఐ.ఎల్.యు.) మరియు బార్ అసోసియేషన్ నిర్వహించిన న్యాయవాద వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులను ఆయన ప్రారంభిస్తూ, నూతన మేజర్ చట్టాల అమల్లో సందేహాలు తలెత్తుతున్నాయని, అవి పరిష్కారం కావల్సిన అవసరముందని ఆయన చెప్పారు.

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఎం.వి. ప్రసాద్ రావు అధ్యక్షత వహించిన ప్రారంభ సభలో రాష్ట్ర అధ్యక్షులు, బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ, కొత్త గూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారా యణి, ప్రసంగించారు. ఏ.ఐ.ఎల్.యు. జిల్లా కార్యదర్శి రమేష్ కుమార ముక్కడ్ స్వాగతం పలికారు. హైద్రాబాద్ కు చెందిన ప్రముఖ సీనియుర్ న్యాయవాది సి.వి.ఎల్.ఎన్. మూర్తి ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ బోధించగా, శ్రీమతి వావిలాల ఆశయ మహిళల చట్ట పరమైన హక్కులపై బోధించారు. న్యాయవాదుల సమస్యలపై కొల్లి సత్యనారాయణ ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎల్.యు. జాతీయ కౌన్సిల్ సభ్యులు జె. శివరాం ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.కిషన్ రావు, జిల్లా కోశాధికారి కిలారు పురుషోత్తం రావు, జిల్లా కమిటీ సభ్యులు కె. అన్నపూర్ణ, సుడిగాలి వెంకట నర్సయ్య, బండారు అరుణ్ చంద్, మేదర మెట్ల శ్రీనివాసరావు, ఉడతనేని శ్రీనివాసరావు, టి. చైతన్య, పాయం రవివర్మ, రావిలాల రామరావు, అరికాల రవికుమార్, దూదిపాల రవికుమార్, తెల్లబోయిన రమేష్, ఉప్పు అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని రైలు ఢీకొని మహారాష్ట్ర కూలి మృతి



ఓదెల/పెద్దపల్లి అక్టోబర్ 19(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పొత్కపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో గొల్లపల్లి గేటు దగ్గర గుర్తుతెలియని రైలు ఢీకొని వ్యక్తి మృతి రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర చని గ్రామానికి చెందిన పురుషోత్తం శ్రవణ్ ఘూటి వయస్సు 23 చెన్నైలో పోలీసులు వేసుకోవడానికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్ళటానికి ఏదో ట్రైన్లో ప్రయాణం చేసి మార్గం మధ్యలో ట్రైన్ దిగి కొన్ని రోజులుగా పొత్కపల్లి ఏరియాలో తిరిగేవాడని నిన్న గొల్లపల్లి రైల్వే గేట్ దగ్గరలో మొత్తం సరిగా లేనట్టు ప్రవర్తిస్తూ రైల్ పట్టాలపై తిరిగాడు అని గల వ్యవసాయదారులు తెలిపారని రైలు పట్టాల వెంట తిరుగుతున్న తరుణంలో గుర్తు తెలియని రైలు ఢీకొని మృతి చెంది ఉంటాడని అతని దగ్గర లభించిన ఫోన్ నెంబర్ ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చామని అన్నారు

# కొలిమికుంట అంగన్వాడీ కేంద్రంలో వీఎన్.ఎచ్ డే

## -విలెజ్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ డే కార్యక్రమం



**చొప్పదండి/ కరీంనగర్, అక్టోబర్ 19 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి మండలం లోని కొలిమిగుంట మొదటి అంగన్వాడి సెంటర్ లో విలెజ్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ డే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో గ్రామంలో ఆరోగ్య పరిస్థితులు, పౌష్టిక ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపఆహార గూర్చి వారికి వివరించారు.

ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ శశి కిరణ్మయి, ఏఎన్ ఏం సుమలత, గర్భవతులు,తల్లులు,అంగన్వాడి టీచర్ మల్లీశ్వరి పాల్గొన్నారు

# మహిళాబహిరంగ సభను జయప్రదం చేయండి.

## ఐద్వా రాష్ట్ర రాష్ట్రఉపాధ్యక్షురాలు బుగ్గ వీటి సరళ.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /19 అక్టోబర్ /అక్షరం న్యూస్: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర 4వ మహాసభల దర్భంగా అక్టోబర్ 21వ తేదీన కొత్తగూడెం పట్టణంలో జరుగుతున్న మహిళా ప్రదర్శన,బహిరంగసభను జయప్రదం చేయాలని ప్రదర్శన, బహిరంగ సభకు మహిళల అధిక సంఖ్యలో హాజరు కావాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గ వీటి సరళ విజ్ఞప్తి చేశారు.

యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ లో సరళ మాట్లాడుతూ 21వ తేదీ సోమవారం మధ్యాహ్నం 1 గంటకు కొత్తగూడెం పాత బస్ డిపో ప్రాంతం నుండి ప్రదర్శన ప్రారంభమవుతుందని మధ్యాహ్నం 2గంటలకు సూర్యాప్యాలెస్ ఎదురుగా ఉన్న గ్రౌండ్ నందు బహిరంగ సభ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ బహిరంగ సభలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జాతీయ నాయకురాలు మాజీ రాజ్యసభ సభ్యురాలు బృందాకారత్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు .అలాగే ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలె, జాతీయ అధ్యక్షురాలు పి.కె. శ్రీమతి, మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ వ్నిడియం. బాబురావు,ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్. పుణ్యవతి జాతీయ ఉపాధ్యక్షురాలు సుధా సుందర్ రామన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టీ జ్యోతి తదితరులు పాల్గొంటారని బుగ్గవీటి సరళ తెలిపారు.. మహిళలపై హింస, అత్యాచారాలు వేధింపులకు వ్యతిరేకంగా ఐద్వా పోరాటాలు నిర్వహిస్తుదని పేర్కొన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మహిళలను మధ్యయుగాలు నాటికి నడిపించాలని ప్రయత్నిస్తుందని విమర్శించారు. మహిళల స్వేచ్ఛ ,సమానత్వం విషయాలలో మత భావజాలం ఆధారంగా నియంత్రించడం కోసం ఆర్ఎస్ఎస్ తీవ్రస్థాయిలో ప్రయత్నిస్తుందని పేర్కొన్నారు. మహిళల అభివృద్ధిని, సమానత్వాన్ని అడ్డుకోవడం కోసం రాజ్యాంగంలో పేర్కొనబడిన మహిళ హక్కులకు విఘాతం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వ చర్యలు ఉన్నాయని వాటికి వ్యతిరేకంగా ఐద్వా పోరాడుతుందని తెలిపారు. కుటుంబ ఆదాయాల్లో అత్యధిక భాగం విద్యా, వైద్యానికి ఖర్చవుతున్నాయని దీన్ని నియంత్రించాలంటే ప్రభుత్వం ఆధ్వర్యంలోనే మెరుగైన వైద్య సేవలు, నాణ్యమైన విద్యా ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఐద్వా, పోరాడుతుందని తెలిపారు. మద్యాన్ని ప్రభుత్వాలు ఆధాయ మార్గంగా ఎంచుకున్నాయని దాని ఫలితంగా అనేక కుటుంబాలు ఆర్థిక సమస్యల్లో చిక్కుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ వ్యవస్థను చిన్నాభిన్నం చేయటంలో మద్యం కీలక పాత్ర పోషిస్తుందని మద్యపాన నియంత్రణ చేపట్టడం ద్వారా కుటుంబ వ్యవస్థను నిలబెట్టడంతో పాటు పేదల్లో ఆర్థిక ప్రగతిని సాధించడానికి ప్రభుత్వాలు నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలను నియంత్రించడానికి ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలనిడిమాండ్ చేశారు. మార్కెట్ వ్యవస్థను కార్పొరేట్ శక్తులు చేతుల్లో పెట్టిన దాని ఫలితంగా నిత్యావసర సరుకుల ధరల నియంత్రణలో లేకుండా పోయిందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు డ్రగ్స్ పై సరైన నియంత్రణ చేయని కారణంగా యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని ఫలితంగా కుటుంబాలు కూడా తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం, మత్తు పదార్థాల వాడకం కూడా ప్రధానమైన సమస్యగా ఉందని వాటిని నియంత్రించాల్సిన ప్రభుత్వాలు నిమ్మకు నీరు వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర మహాసభల్లో రాష్ట్రంలో మహిళలు ఎదుర్కొంటున్నటువంటి ప్రధాన సమస్యలపై చర్చించి పోరాటాలకు ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. మత్తు పదార్థాలు, మద్యం నియంత్రణ తదితర సమస్యలపై భవిష్యత్తు పోరాటాలు కార్యచరణ ఉంటుందని బుగ్గవీటి సరళ పేర్కొన్నారు. 21వ తేదీన జరిగే బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది మహిళలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

ఈ పత్రిక విలేకరుల సమావేశంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం జ్యోతి , కొత్తగూడెం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎ. ఇందిరా ,ఎస్. లక్ష్మి పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ కమిటీ) సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /19 అక్టోబర్ /అక్షరం న్యూస్: ఐ టి ఓ సి కార్యాలయం మీటింగ్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో (దిశా) చైర్మన్ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ. జితేష్ వి. పాటిల్ , అయితే డిఎపిఓ రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు ,పాయం వెంకటేశ్వర్లు ,మాలోత్ రాందాస్ ,జారే ఆదినారాయణ, దిశ కమిటీ సభ్యులు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని అభివృద్ధి పథకాల పై అధికారులతో సమీక్ష జరుపుతున్నారు.

ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

## జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి జి.భానుమతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /19 అక్టోబర్ /అక్షరం న్యూస్: సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం విద్య,సామాజిక ఎదుగుదల మొదలైన అంశాల పట్ల అవగాహన కల్పించడానికి " అంతర్జాతీయ బాలిక దినోత్సవం" ను జరుపుకోవడం జరుగుతుందని న్యాయమూర్తి తెలిపారు. శనివారం బాబు క్యాంపు గవర్నమెంట్ హై స్కూల్ లో నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి జి.భానుమతి ముఖ్య అతిథిగ పాల్గొని ప్రసంగించారు. బాలికల ప్రాథమిక హక్కులైన పౌష్టికాహారం, విద్య లాంటివి సరిగా అందేలా చూడాలని తెలిపారు. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా బాలికలు అన్ని రంగాల్లో ఉన్నతంగ రాణిస్తారని అన్నారు. కాలం చాలా విలువైనదని విద్యార్థినులు పట్టుదల, సమయస్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి మానసిక ఆరోగ్య దినోత్సవం యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు తెలియపరిచారు. మానసిక బలంను సాధించడం వల్ల ప్రతికూల పరిస్థితులను సైతం అధిగమించే ఆత్మస్థైర్యము మనలో ఉంటుందన్నారు. దైనందిన జీవితంలో విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట సేపు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని తద్వారా శారీరకంగా మరియు మానసికంగ ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. జీవితానికి తొలిమెట్టు మానసిక ఆరోగ్యమని ఇది బాగుంటేనే మనలో ఆత్మవిశ్వాసం వెన్నంటే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు, డిప్యూటీ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, అసిస్టెంట్ కౌన్సిల్స్ నాగ శ్రవంతి, జ్యోతి విశ్వకర్మ,బాబు క్యాంపు హెడ్ మాస్టర్ బి. నీరజ, ఉపాధ్యాయులు ఎస్.కె దస్తగిరి,సునందిని, ఏ. చందర్ రావు,సౌందర్య,బీమా పీ.డీ స్టెల్లా విద్యార్థులు పాల్గొన్నారు.



# కక్షసాధింపు కేసులతో మసకబారుతున్న ప్రభ !

రాజకీయ అవినీతిపై మోడీ తన పదేళ్ల పాలనలో ఒక్క నేతపైనా కేసును రుజువు చేయించలేక పోయారు. కేవలం విచారణలు, జైళ్లు, బెయిళ్లు లాగా కథ నడుస్తోంది. మొన్నటికి మొన్న ఆప్ నేత సత్యేంద్ర జైన్ దాదాపు రెండేళ్ల తరవాత జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. అంతకుముందు సిసోడియా, కేజ్రీవాల్, కవిత, హేమంత్ సోరెన్ వంటి వారు కూడా బెయిల్‌పై వచ్చారు. ఈ అందరిలో ఒక్కరిపైనా కేసులు రుజువు కాలేదు. దీనినిబట్టి ఇడి, సిబిఐల సమర్థతపైనా అనుమానాలు వస్తున్నాయి. అంతేగాకుండా ఇవన్నీ కూడా కేవలం రాజకీయ కక్షసాధింపు కేసలుగానే ప్రజలు ఆలోచిస్తున్నారు. నిజానికి అవినీతి కేసుల్లో నిక్కచ్చిగా వ్యవహరించడడం లేదు. బెయిల్‌పై ఉన్న జగన్ ఎపిని అడ్డగోలుగా ఐదేళ్లు పాలించి, అక్రమాలకు పాల్పడ్డా కేసులు లేకుండా పోయాయి. కెసిఆర్ కుటుంబం అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డా కనీసం ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. ఇలా నేతల అవినీతిపై ఆరోపణలు చేసింది సాక్షాత్తు ప్రధాని మోడీయే. అయినా అవి విచారణకు నోచుకోలేదు. ఒక్కరు కూడా శిక్షార్హులు కాలేదు. దీనికంతటికీ కేసుల్లో బలం లేకపోవడం లేదా చిత్తశుద్ధి లోపించడం వటంటి కారణాలు కావచ్చు. రాజకీయాల్లో నిజాయితీ ఉండాల్సిందే. అవినీతిని దునుమాడాల్సిందే. నీతిమాలిన పనులు చేయకుండా చూసుకోవాలి. అవినీతికి పాల్పడే నేతలను శిక్షించాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కారాదు. కానీ జరుగుతున్న తంతు చూస్తుంటే.. అందుకు భిన్నంగా ఉంది. రామరాజ్యం పేరుతో..ప్రవచనాలు పలికిన ప్రధాని మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు మాత్రం పూర్తి పక్షపాతంగా ఉంటున్నాయి. కేజ్రీవాల్, సిసిఓడియా, సత్యేంద్ర జైన్, జార్ఖండ్ సిఎం హేమంత్ సోరేన్ లాంటి వారిని వేటాడి వెంటాడి ఇడి వేధించిన తీరుతో ఒరిగిందేమీ లేదు. కేసుల్లో బలం లేకపోవడం, రుజవులు సంపాదించకపోవడం, కేవలం వేధింపు చర్యగానే చూడాలి. అలాగే తెలుగు రాష్ట్రాల్లో అవినీతి ముఖ్యమంత్రులుగా రాజ్యమేలిన కెసిఆర్, జగన్‌లను మాత్రం ఏమీ చేయలేకపోయారు. ఇక్కడ వీరిని ట్రంప్ కార్డుల్లా వాడుకున్నారు. రేపు ఏ అవసరం వస్తుందో అన్న భయంలో కాపాడుకుంటూ వచ్చారు. అయితే అవినీతి, అహంకారానికి పాల్పడిన కెసిఆర్ కుటుంబంపై రంకెలు వేసిన ప్రధాని మోడీ ఆయనపైనా, కూతురు కవితపైనా ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. కవితను అరెస్ట్ చేసి జైలులో పెట్టినా కేసు నిలబడలేదు. దీంతో ప్రజలే తీర్పును ఇచ్చారు. అందుకే ప్రజలు తీర్పు ఇచ్చి అవినీతికి పాల్పడ్డ కెసిఆర్, జగన్‌లను అధికారానికి దూరం చేశారు. ఐదేళ్లపాటు ఎపిలో జగన్ బెయిల్‌పై ఉన్నా మోడీ పట్టించుకోలేదు. కేసులు ఏవీ ఆయనను ఏమీ చేయలేదు. ఇదంతా మోడీ ప్రాపకం వల్లనే అని చెప్పాల్సిన అవసరం లేదు. కానీ జార్ఖండ్‌లో మాత్రం అలా జరగలేదు. మోడీ ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలకు జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ ప్రభుత్వం బలైంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి)ని ప్రయోగించి ఏకంగా ముఖ్యమంత్రినే అరెస్టు చేయించింది. ఢిల్లీ, జార్ఖండ్‌లలో సిఎంలను అరెస్ట్ చేయించి మోడీ చరిత్ర సృష్టించారు. ఈడీ చర్యల కారణంగా దానికి ఉన్న ప్రతిష్ట దిగజారింది. సిబిఐ ప్రతిష్టా దిగజారింది. ఈ రెండు సంస్థలు దర్యాప్తులో పెద్దగా పురోగతి సాధించలేక పోతున్నాయి. ఎపిలో వైఎస్ వివేకనందరెడ్డి హత్య కేసును ఛేదించలేక పోయారు. ఈడీ అధికారుల చర్యల కారణంగా తాము, తమ కుటుంబం బాధపడ్డామనీ, తీవ్రమైన మనో వేదనను ఎదుర్కొన్నామనీ కేసులు ఎదుర్కొన్న నేతలు వ్యాఖ్యానించారు. ఇకపోతే కెసిఆర్, జగన్‌లకు లేని వేధింపులు జార్ఖండ్‌లో సోరేన్‌కు మాత్రమతప్పలేదు.

ప్రజలు ఇలాంటి దర్యాప్తులపై ఆలోచించాలి. గతంలో అసోం సిఎం హిమంత్ బిశ్వశర్మ కూడా ఇలాగే ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బిజెపిలో చేరాక అవినీతి కేసులు మాయమయ్యాయి. తాజాగా సిబిఐ,ఈడీ, బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకత వస్తోంది. . నిజానికి కుంభకో ణాలకు, అవినీతికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా శిక్షకు గురి కావాల్సిందే. కానీ కొందరిని మాత్రమే టార్గెట్ కావడం...కేవలం ఎన్‌డిఎ గూటిలో లేని వారికే వేధింపులు రావడం గమనించవచ్చు. రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల నేతలు చేస్తున్న అవినీతిపై చర్యలు తీసుకోవాల్సిందే. అప్పులకుప్పగా చేసి,దివాళా తీయించిన తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ విషయంలో మోడీ ప్రేమ చూపడం సరికాదు. ఢిల్లీ మద్యం స్కామ్‌లో ఉన్న వారినెవరినీ వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలో జరిగిన ఎన్నికల సభల్లో ప్రకటించారు. లిక్కర్ స్కాంలో ఫోన్లు మార్చి డబ్బు తీసుకున్న బీఆర్ఎస్ నేతలు కూడా జైలుకు వెళ్లే సమయం తప్పకుండా వస్తుందని హెచ్చరించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. ఎందుకంటే కవిత జైలుకు వెళ్లడం, బెయిల్‌పై రావడం తప్ప దర్యాప్తులో పురోగతి లేదు. ఈ దేశంలో ఎవరైనా నేరం చేస్తే శిక్ష పడేలా చేసే హక్కు న్యాయస్థానాలకే కాని ప్రభుత్వాలకు ఉండదు. ఢిల్లీ మద్యం స్కామ్ ఇప్పటికే సుప్రీంకోర్టు విచారణలో ఉన్నది. మనీలాండరింగ్ చట్టాన్ని నిర్విచక్షణగా అమలు చేయడం పట్ల సుప్రీంకోర్టు ఇప్పటికే అనేక అభ్యంతరాలను వ్యక్తం చేసింది. అయినప్పటికీ ప్రధానమంత్రి స్వయంగా తాను రాజకీయ ప్రత్యర్థులను శిక్షిస్తానని బహిరంగ సభల్లో ప్రకటించారు. అవినీతిపరులను జైలుకు పంపిస్తామని ప్రకటించిన మోదీ ప్రాజెక్టుల్లో అవినీతి, నిరుద్యోగం, ధరణి పేరిట అక్రమాలు, ఫామ్ హౌజ్‌లో విశ్రమించడం, మూఢ నమ్మకాలు వంటి అనేక అంశాలను తెలంగాణలో నాటి సిఎం కెసిఆర్ విషయంలో ప్రస్తావించారు. కానీ ఒక్కటంటే ఒక్క చర్య తీసుకోలేదు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనన్న ప్రచారం ఇప్పటికీ సాగుతోంది. ఇలా రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేయడం సరికాదు. ఇప్పటికైనా సిబిఐ,ఇడిలను పటిష్టం చేయాలి. రాజకీయాలకు దూరంగా స్వతంత్రంగా అవి పనిచేసుకునేలా చేయాలి. అప్పుడే అవినీతి నేతలకు వణుకు పుడుతుంది.

# మోడీ విధానాలే కాంగ్రెస్‌కు రక్ష

### పార్లమెంట్ ఎన్నికల నుంచి గుణపాఠం నేర్వని బిజెపి

### ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా ప్రాంతీయపార్టీలు



న్యూఢిల్లీ,అక్టోబర్19: మోడీ తీసుకున్న కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాం పేలవంగా మారింది. ప్రజలు మోడీ పిలుపునకు పెద్దగా స్పందించడం లేదు. అందుకే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించారు. కేవలం మోడీ హామీలు నినాదాలుగా మారుతున్నాయి. విధానాలు అటకెక్కతున్నాయి. బిజెపి కన్నా కాంగ్రెస్ మేలన్న వాదన మెల్లగా బలోపేతం అవుతోంది. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా బిజెపి గెలిచింది. దీంతో ఎన్‌డిఎ మిత్రపక్షాల అండతో మోడీ గద్దెనెక్కారు. ఇప్పటికీ మోడీ తన విధానాలు మార్చుకోవడం లేదు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలు తేడా వస్తే మోడీని గద్దె దింపడానికి వెనకాడరు. మరోవైపు ప్రాంతీయ పార్టీలకు దర్యాప్తు సంస్థల పనితీరు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. జార్ఖండ్, ఢిల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఈ రెండు రాష్ట్రాల్లో అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. నిజానికి అరవింద్ కేజీవ్రాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బతీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలిగారు.తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడింది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. లేదా ప్రాంతీయ పార్టీలె కాంగ్రెస్ గొడుగు కింద బలంగా మారుతాయి. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందువల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. లోక్‌సభ ఎన్నికలకోసం మోదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశమవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 9 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి, జనసేన కారణంగగా బిజెపి నిలదొక్కుకో గలిగింది. సొంతంగా ఇప్పుడు పోటీ చేసినా ఆ పార్టీకి ఒక్కసీటు కూడా రాదు. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది. తాజాగా జార్ఖండ్‌లో కూడా హేమంత్ సోరెన్‌ను వెంటాడుతోంది. దేశంలో అనేక చిన్నా చితక, ఉప ప్రాంతీయ పార్టీలు మోదీ భయంతో బీజేపీతో చేతులు కలపక తప్పడం లేదు. అయితే ప్రజల ఆకాంక్షలకోసం ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయో అవి ఆ ఆకాంక్షలను విస్మరించి అధికారాన్ని కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీత అవినీతికి పాల్పడ్డాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల స్వయం కృతాపరాధాలే అని చెప్పుకోవాల్సిందే. ఈ క్రమంలో బిజెపి తన విధానాలు మార్చుకుంటే తప్ప మరింతగా నిలబడలేదు. ప్రజల్లో ఆందరణ పొందలేదు.

# సికింద్రాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తత..

### ఆందోళనలతో దద్దరిల్లిన ముత్యాలమ్మ టెంపుల్ ప్రాంగణం

హైదరాబాద్: సికింద్రాబాద్?లోని కుమ్మరిగూడలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కుమ్మరిగూడ ముత్యాలమ్మ టెంపుల్లో అమ్మవారి విగ్రహం ధ్వంసం ఘటనకు నిరసనగా 2024, అక్టోబర్ 19న హిందూ సంఘాలు బంద్?కు పిలుపునిచ్చాయి.

ఈ క్రమంలో అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుని హిందు సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి. టెంపుల్ వెనకాల ఏరియాలో ఓ మసీదు వైపు చొచ్చుకెళ్లేందుకు నిరసనకారులు ప్రయత్నం చేయగా.. వెంటనే అప్రమత్తమైన పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, నిరసనకారులకు మధ్య తీవ్ర వాగాద్వం చోటు చేసుకుంది. ఘటన స్థలంలో పరిస్థితి అదుపు తప్పడంతో నిరసకారులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయగా.. తీవ్ర ఆగ్రహానికి గురైన నిరసనకారులు పోలీసులపై రాళ్లు, చెప్పులు రువ్వారు. ముత్యాలమ్మ టెంపుల్ ప్రాంగణం నిరసనకారులతో అట్టుడుకుతుండటంతో భారీగా పోలీసులను మోహరించారు.





కాగా, కుమ్మరిగూడ ముత్యాలమ్మ టెంపుల్లో అమ్మవారి విగ్రహం ధ్వంసం ఘటనకు నిరసనగా హిందూ సంఘాలు బంద్?కు పిలుపునిచ్చాయి. సికింద్రాబాద్ లోని పలు మార్కెట్లో దుకాణాలు.. హొటళ్ల తోపాటు వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా మూసివేసి బంద్ పాటించారు. ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహం ధ్వంసానికి నిరసనగా మహంకాళి టెంపుల్ నుండి వేల సంఖ్యలో హిందూ సంఘాల నాయకులు ఆందోళన చేస్తూ నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. హిందూ ప్రజలు స్వచ్ఛందంగా షాప్స్ బంద్ పెట్టి నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. కుమ్మరిగూడ ముత్యాలమ్మ టెంపుల్?లోని అమ్మవారి విగ్రహాన్ని ఓ వ్యక్తి విగ్రహ ధ్వంసం చేయడంతో అట్టుడికిన హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. రాజకీయాలకు అతీతంగా హిందువులు నిరసన ర్యాలీలో పాల్గొని జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తిస్తూ హోరెత్తించారు.

హిందు సంఘాల ర్యాలీతో సికింద్రాబాద్ రాష్ట్రపతి(%ూ%) రోడ్డులో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వేల సంఖ్యలో నిరసనకారులు ఆర్పీ రోడ్డు బాటా చౌరస్తా మధ్యలో కూర్చొని నిరసన తెలుపుతుండడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. రోడ్డుపై బైఠాయించిన నిరసనకారులను కాలి చేయించి ట్రాఫిక్?ను క్లియర్ చేశారు పోలీసులు. హిందూ సంఘాల నిరసనకారులు మహంకాళి టెంపుల్ నుండి మోండా మార్కెట్ మీదుగా కుమ్మరిగూడ ముత్యాలమ్మ ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్?తో పాటు స్థానిక బీజేపీ కార్పొరేటర్లు.. హిందూ సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లాలో దారుణం

### మహిళను ఆటోలో ఎక్కించుకుని అత్యాచారం

నిజామాబాద్,అక్టోబర్19:నిజామాబాద్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఓ మహిళపై నలుగురు దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆటోలో మహిళను ఎక్కించుకుని తీసుకెళ్లి వారు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారు. శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా.. శనివారం ఉదయం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం రాత్రి ఒంటరిగా ఉన్న మహిళను పలువురు వ్యక్తులు ఆటోలో నిజామాబాద్ బస్టాండ్ వద్ద ఎక్కించుకున్నారు. అక్కడి నుంచి డిచ్‌పల్లి ప్రాంతానికి తీసుకువెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డారు. అనంతరం బాధితురాలు నగరానికి చేరుకుని శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని ఒకటో పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ అఘాయిత్యానికి పాల్పడిన వారు డిచ్‌పల్లికి చెందిన వారిగా పోలీసులు అనుమానిస్తున్నారు. బాధిత మహిళను వెంటబెట్టుకుని ఘటనాస్థలికి తీసుకెళ్లి పోలీసులు పరిశీలించారు. బస్‌స్టాండ్ వద్ద ఆటోకు సంబందించిన వీడియో ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

# చెరువులోకి దూసుకెళ్లిన డ్రైవింగ్ కారు

### స్థానికుల సాయంతో ఇద్దరూ క్షేమం

జనగామ,అక్టోబర్19:ఓ వ్యక్తి డ్రైవింగ్ నేర్చుకుంటుండగా కారు చెరువులోకి దూసుకెళ్లింది. డ్రైవింగ్ నేర్చుకుంటున్న వ్యక్తి, నేర్పుతున్న వ్యక్తి ఇద్దరూ కారులోనే చిక్కుకుపోయారు. స్థానికులు గమనించి వారికి సాయం చేయడంతో ఇద్దరూ సురక్షితంగా ఈదుకుంటూ బయటికి వచ్చారు. జనగామ పట్టణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. జనగామలోని బతుకమ్మ కుంట పక్కన ఉన్న గ్రౌండ్‌లో ఓ వ్యక్తి మరో వ్యక్తికి కారు డ్రైవింగ్ నేర్పుతున్నాడు. ఈ క్రమంలో అయోమయానికి గురైన ట్రెయినీ డ్రైవర్ కారు బ్రేక్‌కు బదులుగా యాక్సిలేటర్ తొక్కాడు. దాంతో కారు చెరువులోకి దూసుకెళ్లింది. ఇది గమనించిన స్థానికులు డోర్ లాక్ తీసి ఈదుకుంటూ రండి అని సూచించగా లాక్ రాలేదు. దాంతో విండోలోంచి దూకి ఈదుకుంటూ ఒడ్డుకు చేరారు. కారు ఇంకాస్త లోపలికి వెళ్లి ఉంటే ఇద్దరి ప్రాణాలు పోయేవి. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# ముగ్గురు యువకులకు శిరోముండనం

### యువకుడి ఆత్మహత్యా యత్నం

### పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు

నాగర్‌కర్నూల్,అక్టోబర్19: జిల్లాలో అమానుషం చోటు చేసుకుంది. ఓ కేసు విషయంలో లింగాల పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ముగ్గురు యువకులతో ఓ ఎస్సై దురుసుగా ప్రవర్తించాడు. తన ముందే ఓ యువకుడు తల దువ్వుకున్నాడని కోపంతో ఊగిపోయిన ఎస్సై.. ముగ్గురు యువకులకు గుండు గీయించాడు. దీంతో మనస్తాపానికి గురైన యువకుడు ఆత్మహత్యకు యత్నించాడు. నాగర్‌కర్నూలు జిల్లా లింగాల వద్ద ఓ పెట్రోల్ బంక్ సిబ్బందితో ముగ్గురు యువకులకు ఇటీవల గొడవ జరిగింది. దీనిపై పెట్రోల్ బంక్ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముగ్గురు యువకులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించిన ఎస్సై జగన్మోహన్ రెడ్డి.. వారికి వార్నింగ్ ఇచ్చాడు. ఆ సమయంలో ఓ యువకుడు తల దువ్వుకోవడంతో ఎస్సై సీరియస్ అయ్యాడు. నా ముందే తలదువ్వుకుంటావా అని వారిపై కోపంతో రెచ్చిపోయాడు. వెంటనే

ముగ్గురు యువకులకు గుండు గీయించాడు. ఇలా అందరిముందు గుండు గీయించడంతో ముగ్గురు యువకులు మనోవేదనకు గురయ్యారు. వారిలో నితీశ్ అనే యువకుడు తీవ్ర మనస్తాపం చెందాడు. తన పరువు పోయిందని భావించి ఉరివేసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. వెంటనే అతడిని నాగర్‌కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం నితీశ్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మిగతా ఇద్దరు యువకులను ఊరు విడిచి హైదరాబాద్ వెళ్లిపోవాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన ఇప్పుడు సంచలనంగా మారింది. అయితే ఇంత జరిగినప్పటికీ ఆ పోలీసులు మాత్రం తమ బుద్ధిని పోనిచ్చుకోలేదు. ఈ వివరాలు ఎక్కడా వెల్లడించవద్దంటూ హుకుం జారీ చేశారు.

# కెటిఆర్..ఎక్కువగా అరవకు

### కాంగ్రెస్, మీరు ఇద్దరూ ఒక్కటే

### ఫోన్ ట్యాపింగ్‌లో మ్యా ఫిక్సింగా నిజామా కాదా?

### గట్టిగా హెచ్చరించిన బండి సంజయ్



హైదరాబాద్,అక్టోబర్19: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్ట్రాం కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి పదవి, సీఎం రేవంత్ రెడ్డిపై తాను చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ ట్వీట్ చేయడంపై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీని కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయ పడుతున్నారని, రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక బీజేపీ అనుబంధ ప్రభుత్వమా? అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. దీనికి కౌంటర్‌గా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కేటీఆర్‌పై కేంద్ర మంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ' కేటీఆర్ అరవకు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నువ్వు, మీ నాన్న కేసీఆర్ దోషులు. ఎందుకు మిమల్ని సీఎం రేవంత్ రెడ్డి అరెస్టు చేయడం లేదు. తండ్రికొడుకులు ఇద్దరూ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంది నిజం కాదా?. రేవంత్ రెడ్డి.. నీకు దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగించాలి. మేము కూడా కేంద్రం తరుపున సీబీఐని రిక్వెస్ట్ చేస్తాం. అప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని బయటపడుతుంది. హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికలకు కాంగ్రెస్ ఖర్చు చేసిన డబ్బు బీఆర్ఎస్ పార్టీ ఇచ్చినదే. కేటీఆర్ అహంకారమే ఆ పార్టీని ఈ దుస్థితికి తెచ్చింది. నీ అహంకారపూరిత మాటల వల్లే మీ పార్టీ గత ఎన్నికల్లో ఓడిపోయింది. ఇప్పుడు మళ్లీ అదే రకంగా మాట్లాడుతున్నావు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటి కానే కాదు. దోస్తులమైతే ఫోన్లలో మాట్లాడుకుంటాం. మీడియాకు స్టేట్మెంట్లు ఇవ్వం. అసలు దోస్తానా కేసీఆర్, కాంగ్రెస్ కే ఉంది అంటూ వ్యాఖ్యానించారు.

హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డబ్బు సహాయం చేసింది కేసీఆరే. డబ్బు సంచులతో ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలకు ఇచ్చింది వాస్తవం కాదా?. మీ రెండు పార్టీల మధ్య స్నేహ సంబంధాలు లేకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసు ఎందుకు ముందుకు సాగడం లేదు. ఈ కేసులో కేసీఆర్ ఆదేశాల మేరకే అధికారులు ట్యాపింగ్ చేసినట్లు క్లియర్‌గా రిపోర్టు ఉంది. ఈ రిపోర్టు ప్రకారం కనీసం ఆయనకు 41సీఆర్పీసీ నోటీసూ ఎందుకు ఇవ్వడం లేదు. దీన్ని బట్టి అర్థమవుతుంది బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని. మీ మధ్యలో స్నేహం లేకపోతే కేసును సీబీఐకి అప్పగించండి. సీబీఐ ద్వారా విచారణ జరిపితే అన్ని విషయాలు బయటకు వస్తాయి' అన్నారు.

# రేంవత్ సర్కార్‌కు బండి అండ

హైదరాబాద్,అక్టోబర్19: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీని కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయ పడుతున్నారంటూ ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక బీజేపీ అనుబంధ ప్రభుత్వమా? అంటూ కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. ముఖ్యమంత్రి సీటు నుంచి రేవంత్ రెడ్డిని దించేందుకు కాంగ్రెస్ మంత్రులే కుట్రలు చేస్తున్నారని బండి సంజయ్ అన్నారు. వారు సరైన సమయం కోసం ఎదురు చూస్తున్నారని.. మూసీ, హైడ్రా, గ్రూప్- 1 విషయంలో సీఎం రేవంత్ తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే నష్టపోతారని హెచ్చరించారు. హైడ్రా, గ్రూప్-1 పరీక్షల ఆందోళలను మంత్రులు తమకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ ఘాటుగా స్పందించారు. రేవంత్ రెడ్డిని కాపాడేందుకు బండి సంజయ్ తపిస్తున్నారని, తెలంగాణలో ఉన్నది బీజేపీ అనుబంధ ప్రభుత్వంలా కనిపిస్తోందంటూ కేటీఆర్ చురకలు అంటిస్తూ ట్వీట్ చేశారు. ఇకపోతే తెలంగాణ ప్రభుత్వానికి మద్యంపై ఉన్న ధ్యాస రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకు లేదని బీఆర్ఎస్ నేత కేటీఆర్ మరో ట్వీట్ చేశారు. మందుపై ఉన్న ధ్యాస మంచి బోధన, మందుబిళ్లలు, మూసీ బాధితులు, మంచినీళ్లపై లేదన్నారు. అలాగే పింఛన్ల పెంపుపై సీఎంకు శ్రద్ధ లేదన్నారు. ప్రభుత్వానికి మద్యంపై ఉన్న ధ్యాస రైతు భరోసా పెంపుపై లేదని ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వంపై అడ్డగోలు ఆరోపణలు చేశారని, అధికారంలోకి వచ్చిన తర్వాత అడ్డగోలుగా ధరలు పెంచేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహించారు.

## శిథిలావస్థకు చేరుకుంటున్న ప్రభుత్వ పాఠశాలలు

### పాఠశాలలపై ప్రభుత్వం దృష్టి సారించాలి

### బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్



**హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 19(అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలపై దృష్టి సారించాలని బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ అన్నారు. శనివారం మండలంలోని ముల్కనూర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పైకప్పు పెచ్చులూడుతున్న పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పాఠశాలలకు పక్క భవనాలు నిర్మించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం పనులు ప్రారంభించినా , వాటిల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని, నిధులు లేక నత్తనడకన సాగుతున్నాయన్నారు. చేసిన పనులకు బిల్లులు రాక పనులు నిలిపివేశారన్నారు. ముల్కనూర్ ప్రభుత్వ ఆసుపత్రిని విస్తరించి మండల ప్రజలకు 24 గంటలు వైద్యం అందించే విధంగా స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఊసకోయిల కిషన్, గుండెల్లి సదానందం, శ్రీరామోజు శ్రీనివాస్, దొంగల వేణు, అంబీర్ కవిత, రాణా ప్రతాప్, అయితసాయి, బైరి సదానందం, రాజేందర్ నవీన్ భాస్కర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడికి పూర్వ విద్యార్థుల సన్మానం



**హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 19(అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గత 10 సంవత్సరాలుగా విధులు నిర్వర్తించి, శనివారం బదిలీపై వెళ్తున్న గడ్డం రాజేందర్ కి గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు కలిసి ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలోని ఉపాధ్యాయులను, అధికారులను గౌరవించాలన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాజీ వార్డు సభ్యులు తాళ్లపల్లి కుమారస్వామి, తాళ్ల పెల్లి అరవింద్ ,ప్రదీప్ ,గంగూలీ, బన్నీ ,మిన్ను ,చందు,బొక్క సునీల్ ,వినయ్, నావదీప్, గ్రామస్తులు తాళ్లపల్లి రాజయ్య, గడ్డం కనకయ్య, ఒల్లాల తిరుపతి, తాళ్లపల్లి అశోక్, సిగ కొమురయ్య, గడ్డం శివ, తాళ్లపల్లి అనిల్, కొక్కుల ఓదెలు,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఖదిర మమత, తాళ్లపల్లి తిరుమల, తాళ్లపల్లి రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాటక రంగంలో జిల్లా స్థాయిలో బహుమతులు పొందిన విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయ బృందం



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/అక్టోబర్ 19(అక్షరం న్యూస్)**
గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి.రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయిలో జరిగిన కలోత్సవంలో భాగంగా బి.రాజశేఖర్ దుర్యోధనుని ఏకపాత్రాభినయం తో చక్కని నటనను ప్రదర్శించి జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచాడు. కనువిప్పు అనే నాటకం ద్వారా వృద్ధులను, వృద్ధాశ్రమంలో చేర్చవద్దని ఎనిమిదవ తరగతి విద్యార్థినిలు రిషిక, తేజస్విని ,గీతిక,సిరి చక్కని సందేశాన్నిచ్చారు. 9వ తరగతి విద్యార్థిని పి. లాస్య శాస్త్రీయ నృత్యంలో ఆదిశక్తి అమ్మవారిలా నాట్యం చేసి అందరిని ఆకట్టుకుంది. గతనెలలో జరిగిన జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష లో భాగంగా. సెల్ ఫోన్ ఎక్కువగా వాడడం వలన జరిగే అనర్థాలను 8వతరగతి విద్యార్థులు నాటకీకరణ చేసి జిల్లాస్థాయిలో తృతీయ బహుమతిగా ?750 గెలుపొందారు. నాటకం లో పాల్గొన్న విద్యార్థులకు తెలుగు ఉపాధ్యాయులు ముత్యాల నరేందర్ మరియు కాల్వ రాజయ్య మంచి పుస్తకాలతోపాటు 500 బహుమానం అందించారు. అలాగే %వా+ఖీ% గేమ్స్ లో భాగంగా 7వ తరగతి విద్యార్థి రాఘవ గద్వాల జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రికెట్ గేమ్ లో పాల్గొని ఉత్తమప్రతిభనుసాధించారు. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. గంగారాం,మరియు ఉపాధ్యాయినీ. ఉపాధ్యాయులు అభినందించారు.

## కాంగ్రెస్ రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు సుభాష్ చందర్ రెడ్డి గుండెపోటుతో మృతి



**రఘునాథపల్లి, అక్టోబర్ 19:**
మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు లింగాల సుభాష్ చందర్ రెడ్డి (62) శనివారం గుండెపోటుతో హైదరాబాద్ లో మృతి చెందాడు. సుభాష్ చందర్ రెడ్డి అకాల మరణంతో ఇబ్రహీంపూర్ గ్రామం తో పాటు మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సుభాష్ చందర్ రెడ్డి ప్రస్తుత జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి తమ్ముడు, సుభాష్ చందర్ రెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, నాయకులు సింగపురం ఇందిర, జంగా రాఘవ రెడ్డి, ఐఎన్టీయుసీ(327) జిల్లా అధ్యక్ష డు నీలం ఐలేష్, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, తోపాటు మండల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

# ఆగిపోయిన మసీద్ పనులు కొనసాగించాలి ..



## మసీద్ సదర్ గా అక్బర్ పై విచారణ జరిపించాలి .

**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 19 (అక్షరంన్యూస్)**
ఖమ్మం : శుక్రవారి పేట అస్తబల్ మసీద్ లో ఆగిపోయిన నిర్మాణ పనులు వెంటనే చేపట్టి , నూతన కమిటీని ఏర్పాటు చేసి మసీద్ అభివృద్ధి కొరకు పాటుపడలని కోరారు . మసీద్ సదర్ గా ఉన్న అక్బర్ మసీద్ యొక్క లావాదేవులు చూపించాలని శుక్రవారి పేట ముసలీలు నిరసన వ్యక్తం చేశారు . అతను 2020 సంవత్సరం నుండి శుక్రవారి పేట మసీద్ సదర్ గా ఉన్నారు . ఆ తర్వాత ఇతని యొక్క కమిటీని 06-05-2022న డీజల్ (రద్దు) అయినట్లు స్వయంగా వక్స్ బోర్డు ఇన్స్పెక్టర్ ఫసియుద్దీన్ ముసలీల సమక్షం లో చెప్పడం జరిగిందని అన్నారు . ఆయన హయాంలో 2020 లో మసీద్ పునర్ నిర్మాణ పనులు స్టార్ట్ చేశారని పేర్కొన్నారు . మసీద్ కి వచ్చిన విరాళాలు (ఫండ్స్) లో కొంత అవకతవకులు జరిగాయని అడిగిన వారిపై అక్రమ కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడుతున్నారని ముసలీల నాయకులు ఆరోపించారు . వారి వలన రెండు వేల మంది ముస్లింలు ఇబ్బందులు పడుతున్నారని అది వారికి తగదన్నారు . అతను ఒక న్యాయపరమైన వృత్తిలో ఉండి పదిమందికి న్యాయం చేయాల్సిన వ్యక్తి ఇలాంటి పనులకు పాల్పడటం మా దురదృష్టకరమన్నారు . ఇలాంటి వారిని గుర్తించి వక్స్ బోర్డ్ వారు ఎటువంటి హోదాలు , పదవులు ఇవ్వద్దని మళ్లీ మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరుద్ధం కాకుండా చూడాలని ఇలాంటి వారికి పదవులు హోదాలు ఇస్తే మిగిలిన ముస్లింలకు అన్యాయం జరిగిద్దని అది వక్స్ బోర్డు వారు మిగతా అధికారులు గ్రహించాలని కోరారు . ఈ కార్యక్రమంలో టిప్పు సుల్తాన్ , ఎస్.కె గౌస్ పాషా , ఎస్ డి వాజిద్ , ఎండి హమీద్ , ఎస్కే ఖాజా, ఎస్ డి ఇస్మాయిల్ , ఎండి సిరాజ్ , ఎస్ డి సాహిద్ , ఎస్కే హర్షద్ , అన్వర్ తదితరులు పాల్గొన్నారు . గత మూడు సంవత్సరాలుగా కమిటీ లేకుండా మస్జిద్ ముసలిలో ఇబ్బంది పడుతున్నారని తక్షణమే కొత్త కమిటీ నియమించి సహకరించగలరని అని మీడియా మరియు పాత్రికేయుల సమక్షంలో వక్ఫ్బోర్డ్ అధికారులకు మరియు ప్రజాప్రతినిధులను వేడుకున్నారు

## అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు పాలాభిషేకం



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 19(అక్షరం న్యూస్)**
ఓదెల మండలంలోని రూపు నారాయణపేట గ్రామం నుండి ఇందుర్తి గ్రామం వరకు రెండు కోట్లతో బీటి రోడ్డు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా రూపు నారాయణపేట గ్రామంలో. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూగ్రామాల అభివృద్ధి దాత ఎమ్మెల్యే విజ్జన్న గెలిచినప్పటినుండి అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా. గ్రామాల అభివృద్ధి కి కృషి చేస్తున్న విజయ రమణారావుకు ఓదెల మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. గత పది సంవత్సరాలు ఓదెల మండలం అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే విజ్జన్న గెలిచినప్పటినుండి అభివృద్ధికి కృషి చేస్తున్నాడని స్వతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు మారుమూల గ్రామాలైన చానకొండ గొల్లపల్లి రూప్ నారాయణపేట చిన్న చిన్న గ్రామాలు వెనకబడి ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే విజయ రమణారావు ఎం ఎల్ ఏ అయినా తర్వాత ఇలాంటి గ్రామాలను ప్రపంచానికి తెలియజేయడం కోసం ఎమ్మెల్యే అనేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నాడని ప్రతి పల్లెకు ప్రతి గ్రామానికి లింకు రోడ్లు ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తున్నారని బాయమ్మ పల్లె నుండి జీలకుంట వరకు వయా భీమర పల్లె పందిళ్ల వరకు కొమిర గ్రామ జక్కుల పల్లె నుండి మల్లికార్జున ఆలయం వరకు ఓదెల డి 86 కెనాల్ నుండి జీలకుంట రోడ్డు వరకు కెనాల్ మీద రోడ్డు నిర్మాణం చేయడం అదేవిధంగా 22 గ్రామాల లింకు రోడ్లు నిర్మాణాలు చేసి మండలాన్ని ఒక ఆదర్శవంతమైన మండలంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే ఉన్నారని తప్పకుండా ఎమ్మెల్యే విజయ రమణారావు ఆలోచనలకు తగ్గట్టుగా మనమందరం ఎమ్మెల్యేకు సహకరించి మన గ్రామాలను అభివృద్ధి చేసుకోవడం కోసం మన వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు. మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ అంకం రమేష్ మాజీ ఎంపిటిసి నీర్ల శ్రీనివాస్ ముదిరాజ్ ముదిరాజ్ సింగిల్ విండో డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్ నాయకులు పడాల రాజు కంకణాల భాస్కర్ రెడ్డి రెడ్డి రజనీకాంత్ కట్కూరు సమ్మిరెడ్డి మాజీ ఎంపిటిసి రాగిడి రవీందర్ రెడ్డి రాపర్తి మల్లేష్. జక్కుల వెంకటస్వామి ఆజక రవి. గుర్రం రాములు జిలక .సంతు అరెల్లి కృష్ణ వెంకటేష్ తోపాటు. వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# క్రైస్తవ అవసరతలను ప్రభుత్వం గుర్తించాలి..



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 19 (అక్షరంన్యూస్)**
పెనుబల్లి :క్రైస్తవ అవసరతలను ప్రభుత్వం గుర్తించి క్రైస్తవ సమాజాన్ని ఆదుకోవాలని అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి ఎనోష్ కుమార్ అన్నారు. మండల పరిధిలో కొండ్రుపాడు గ్రామంలో శనివారం మిస్పా ప్రార్థన మందిరం నందు పాస్టర్ మేషక్ అధ్యక్షతన సేవకుల సహవాస కూడిక జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ ప్రజల సంక్షేమం కోసం క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషం అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూడాలని కోరారు. ప్రభుత్వం వెంటనే మండలాలలో స్మశాన వాటికలు ఏర్పాటు, కమ్యూనిటీ హాల్స్, పాస్టర్లకు గౌరవ వేతనం, మందిర నిర్మాణం కొరకు సహాయము చేయాలని కోరారు. క్రైస్తవ సంక్షేమము పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలని ప్రభుత్వమును కోరారు. క్రైస్తవ సమాజం పట్ల ఏఐసీసీ రాష్ట్ర నాయకత్వం నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు. మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..మండల అధ్యక్షులుగా బ్రదర్ కోట దేవదానం, ఉపాధ్యక్షులు తాళ్ళ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చాట్ల నాగేశ్వరావు,సహాయ కార్యదర్శి మోటం జాన్ పాల్, కోశాధికారి పద్దం ఐజాక్, గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మేషక్,దాసరి నతానీయేలు కార్యవర్గ సభ్యులు డేగల జయరాజ్, దుంపల దానియల్ పాల్, గౌరవ సలహాదారులు ఎం రాబర్ట్ విల్సన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో మీడియా సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి డేవిడ్ రాజు, బ్రదర్ తెళ్లురి సంజీవరావు, పి డి దాసు,నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కెనడి రాజు,జాన్ పరం జ్యోతి,సుందర రాజు,జీవన్ కుమార్, పలువురు సేవకులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 20న టీ యు సి ఐ లో ఐ ఎఫ్ టీ యు విలీనం సభను జయప్రదం చేయండి..

### ఐఎఫ్టీయు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 19 (అక్షరంన్యూస్)**
2024అక్టోబర్ 20న హైదరాబాద్ లో జరిగే టీయుసిఐ లో ఐఎఫ్టీయు విలీన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్టీయు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శనివారం తల్లాడ పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారుమాట్లాడుతూ, దేశంలో కార్మికవర్గంపై ప్రభుత్వాల యజమాన్యాల అణచివేత దోపిడీ పెరుగుతుందని,కార్మిక వ్యతిరేక విధానాలు తీవ్రంగా ముందుకు వస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక దోపిడీయే కాకుండా, మతోన్మాద దృక్పథంతో ఫాసిస్టు విధానాలతో మోడీ ప్రభుత్వం ముందుకు వస్తున్నదని ఆయన అన్నారు. కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నదని ఆయన అన్నారు. దేశంలో కార్మికులు అనుభవి స్తున్న పాక్షిక చట్టాలు సైతం సవరించి, యాజమాన్యాలకు అనుకూలంగా మార్చుతుందని విమర్శించారు. బహుళ జాతి కంపెనీలకు సాగిలపడి మొక్కుతున్నదని, కార్మికుల జీవితాలను ఛిద్రం చేస్తున్నదని, ప్రధాన రంగాలైన ప్రభుత్వ రంగాలన్నిటిని,ప్రైవేటు వారికీ అప్పచెప్పుతున్నదని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగాలలో పనిచేసే పర్మినెంట్ కార్మికులను తొలగిస్తున్నదని, విఆర్ఎస్లను ఇచ్చి ఇంటికి పంపుతున్నారని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్లను పెంచుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే,నావిక, రక్షణ, బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి లాంటి సంస్థలను ఆదాని,అంబానీలకు అప్పనంగా ఇవ్వడం ప్రారంభించిందని, మొత్తంగా కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని ఆయన విమర్శించారు. దేశ జనాభాలో 45 కోట్ల కార్మికులలో కేవలం 6 కోట్లు మాత్రమే సంఘ టిత రంగంలో ఉన్నారని, మిగతా 39 కోట్లకు పైగా ఉన్న అసంఘటిత కార్మికులు కడుపేదరికం లో జీవిస్తున్నారని,వారికి కనీస వేతనాలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గ ఐక్యతకు,సమిష్టి ఉద్యమానికి, దేశ వ్యాప్త సంఘ నిర్మాణానికి ఇఫ్ట్ పరితపించిందని, నిర్దేశించిన లక్ష్యాలతో కొనసాగే దేశవ్యాపిత కార్మిక సంఘం కోసం అన్వేషించిందని ఆయన తెలిపారు. 14 రాష్ట్రాలలో సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేసిన టియుసిఐ లో విలీనమై, కార్మికవర్గ పోరాటాలు నిర్వహించబోతున్నామని ఆయన తెలిపారు.

## ఏన్కూర్ జడ్పీహెచ్ఎస్ లో తల్లిదండ్రుల సమావేశం...



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 19 (అక్షరంన్యూస్)**

ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి ప్రతి మూడవ శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు. ఈ సమావేశానికి హాజరైన తల్లిదండ్రులను స్వాగతం పలికి గత నెలలో వారి పిల్లలతో ఇంటి దగ్గర గడిపిన ఒక సంతోషకరమైన వార్తను తల్లిదండ్రులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఏ వన్ ఎగ్జామ్స్ సోమవారం నుండి జరుగుతున్నందున 1.తల్లిదండ్రులు విద్యార్థులకు ప్రశాంతమైన మరియు సంతోషకరమైన వాతావరణ ఏర్పాటు చేయాలని2. ఆరోగ్యకరమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని3. పిల్లలు చదువుకునేందుకు అనుకూల ఇంటి వాతావరణం ఉండేలా చూడాలని తెలియజేయడం జరిగింది. చదువులు మెరుగుదలకు ఏ విధంగా కృషి చేయాలో వివరించడం జరిగింది. తర్వాత తల్లిదండ్రుల ప్రశ్నలు- జవాబులు, వారి ఆలోచనలు పంచుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ఉపాధ్యాయులు రాఘవరావు ,రాధాకృష్ణ ,శ్రీధర్, కస్తూరి ,విజయలక్ష్మి, పుల్లయ్య ,శంకర్రావు, చంద్రప్రకాష్, వర్జినియా, రాంబాబు, నరసింహారావు, సులోచన, భీమ్ సింగ్ ,హాతి రామ్ ,వీరయ్య, కృష్ణవేణి, తల్లిదండ్రులు లక్ష్మి, దేవి సింగ్, తేజ ,కుమార్ ,మాధవి లత ,రాంబాబు ,మొగిలి, సమ్మయ్య, రామకృష్ణ ,వినోద, కమలమ్మ, భవాని ,కుమారి ,వెంకటేష్, నరసింహారావు లు పాల్గొన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినికి ఆర్థిక సాయం..



**ఖమ్మం/ వైరా అక్టోబర్ 19 (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైరా మండలం తాటిపూడి కి చెందిన రామంజరపు రాధకు డీఎస్సీ కోచింగ్ నిమిత్తం వైరా లయన్స్ క్లబ్ నుండి ఐదు వేల రూపాయలు జీఎస్టీ కోఆర్డినేటర్ శ్యాంబాబు ఐదు వేల రూపాయలను లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా శనివారం ఎం ఆర్ కె టవర్స్ నందు అందించారు. అనంతరం మురళీకృష్ణ మాట్లాడుతూ ఆర్థికంగా స్తోమత లేని నిరుపేదలను పై చదువుల నిమిత్తం ఆదుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ కోఆర్డినేటర్ వు%శీ%ద్రు శ్యాంబాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు, కోశాధికారి మరికంటి రాంగోపాల్, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, సభ్యులు ఏపూరి రాజారావు, చెరుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన అనుమండ్ల కిషన్



**ఓదెల/పెద్దపల్లి అక్టోబర్ 19(అక్షరం న్యూస్)**

స్థానిక పొత్కపల్లి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న 1989 వ బ్యాచ్ హనుమండ్ల కిషన్ ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొందారుఈ సందర్భంగా రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాస్ చేతుల మీదుగా ఎఎస్ఐ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఎస్ ఐ కిషన్ మాట్లాడుతూ పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరిగిందని అన్నారు ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన కిషన్ కు శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు

## వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వీల్ చైర్ వితరణ..




**ఖమ్మం/ వైరా అక్టోబర్ 19 (అక్షరంన్యూస్)**

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ అధ్వర్యంలో గొల్లినపాడు కి చెందిన దివ్యాంగురాలు కంచర్ల నాగేంద్రమ్మ కు వీల్ చైర్ 6 వ వార్డ్ కౌన్సిలర్ లయన్ లగడపాటి లక్ష్మీరాజ్యం ఆర్థికసహాయం తో అందించారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ దివ్యాంగులను ఆదుకోవటం లో వైరా గ్రేట్ విజన్ క్లబ్ ముందు వుంటుంది అని తెలిజేశారు. ఈ కార్యక్రమంలో జి ఎస్ టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు,డిజెఎస్ లగడపాటి ప్రభాకరరావు, జెసి ఉంద్రు వరలక్ష్మి, గంగవరపు కిషన్, సెక్రటరీ జాలా పుల్లారావు, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి, లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులకు రక్షణ కవచం కిట్లను అందజేసిన..

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్



**ఖమ్మం/ వైరా అక్టోబర్ 19 (అక్షరంన్యూస్)**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి అన్నారు.ఖమ్మం జిల్లా వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులకు రక్షణ కవచం కిట్లను ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఎంపీ రామ సహాయం రఘు రామ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల కులస్తులకు సబ్సిడీపై సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. గీత కార్మికులు ఆర్థికంగా ఎదిగేందుకు సబ్సిడీపై రుణాలు యంత్ర పరికరాలు అందజేస్తుందని అన్నారు. గీత కార్మికులు సంక్షేమ పథకాలు వినియోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసిందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు ఇవ్వకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపర్నెంట్ జనార్దన్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారిని జ్యోతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ల దుర్గాప్రసాద్, ఎక్సైజ్ సిఐ మమత, పలు శాఖల అధికారులు, గీత కార్మికులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జఫర్ గడ్,అక్టోబర్19, అక్షరంన్యూస్ :**



జఫర్ గడ్ మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని శాసన సభ్యులు కడియం శ్రీహరి చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రేడ్ వన్ వడ్లకు 2320, సాధారణ వడ్లకు 2300, సన్న వడ్లకు 500 బోనస్ గా చెల్లించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని స్పష్టం చేశారు.రెండు లక్షల రూపాయల పైన పంట రుణాలు తీసుకున్న రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు.అందుకు సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు విడుదల కానున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు నప్పటికీ అప్పులు తీసుకొచ్చి రైతుల ఖాతాల్లో నిధులు చేస్తూ వారికి అండగా ఉంటుందని అన్నారు. డిసెంబర్ 9వ తేది లోపు మొత్తం 42 లక్షల మంది రైతులకు 31 వేల కోట్ల రూపాయల పంట రుణాలు మాఫీ చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వందని ఈ సందర్భంగా తెలిపారు.పసలేని, పని చేయని కొన్ని రాజకీయ పార్టీలు కావాలని పని కట్టుకొని ప్రభుత్వం పైన దుష్ప్రచారం చేస్తున్నారని అలాంటి మాటలు నమ్మొద్దని ప్రజలకు తెలియజేశారు. రాజకీయాలకు,గ్రూపులకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేద్దామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు.జఫర్ గడ్ ఐకెపి పనితీరు మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. శ్రీనిధి రుణాలు ఇప్పించే విషయాల్లో అవకతవకలు జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఐకెపి అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, పిఏసిఎస్ చైర్మన్, వ్యవసాయ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సమ్మేళనం విజయవంతం కై అందరూ భాగస్వాములు కావాలి....

### ఆహ్వాన సంఘం అధ్యక్షులు వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్

**ఖమ్మం/ వైరా అక్టోబర్ 19( అక్షరంన్యూస్)**




నవంబర్ 5న ఖమ్మం లో జరుగు రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళనం జయప్రదం కొరకు అందరూ భాగస్వాములు కావాలని ఆహ్వాన సంఘం అధ్యక్షులు వైరా శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం వైరాలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం జరుగు సమ్మేళనం ప్రచార కరపత్రాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామవత్ శ్రీరాం నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తొ కలిసి ఆవిష్కరించారు, గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు గుగులోత్ ధర్మా జాతి కోసం, జనం కోసం గిరిజన సంఘాన్ని నిర్మించి అనేక ఆందోళన పోరాటాలు చేసి హక్కులు సాధించారని ఆయన గుర్తు చేశారు, గిరిజన జాతి హక్కుల కోసం పోరాడిన ప్రతి నాయకుని గుర్తుంచుకుంటామని, ఖమ్మంలో జరిగే గిరిజన సమ్మేళనం విజయవంతం కొరకు తన వంతు అన్ని విధాల సహకరిస్తానని తెలిపారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ శ్రీరాం నాయక్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో గిరిజనులు పేదవాళ్లు సాగు చేస్తున్న పోడు భూములకు హక్కులు సాధించడంలో గిరిజన సంఘం కీలక పాత్ర పోషించిందని ఆయన తెలిపారు. తండాలను పంచాయతీలో గుర్తించడంలో గుగులోత్ ధర్మా , భూక్యా వీరభద్రంలో ఆధ్వర్యంలో పాదయాత్ర కిలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, శీలం నర్సిరెడ్డి, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోతు బాలాజీ నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు మూడ్ గన్యా నాయక్, జిల్లా నాయకులు బానోతు హరిచంద్, గుగులోత్ వేణుగోపాల్ నాయక్, ధరావత్ నరసింహారావు, లాకావత్ శ్రీనివాస్ నాయక్, భూక్యా వీర్య నాయక్ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు మత్స్య సంపదను పెంచేందుకు కృషి చేస్తా..

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**ఖమ్మం/ వైరా అక్టోబర్ 19 (అక్షరంన్యూస్)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు.ఖమ్మం జిల్లా వైరా రిజర్వాయర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన 100% ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ రఘురాం రెడ్డి ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లలను కొనుగోలు చేసి 100% రాయితీపై చేప పిల్లలను చెరువులు కుంటలలో విడుదల చేస్తుందని అన్నారు. రిజర్వాయర్లో పోసిన చేప పిల్లలను వాటి ఎదుగుదలకు మత్స్యకారులు కృషి చేయాలని కోరారు. మత్స్యకారులకు చేపలు పట్టుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు వైరా రిజర్వాయర్ లో 14 లక్షల చేప పిల్లలను విడుదల చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతుందని అన్నారు మత్స్యకారులు మత్స్య సంపదను పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మత్స్య సొసైటీ చైర్మన్ రహమాన్, జిల్లా కన్వీనర్ మామిడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర మార్కెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మున్సిపల్ కమిషనర్ వేణు, సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు మహిళ మృతి



**నల్గొండ/ అడవిదేవులపల్లి/అక్టోబర్ 19 /అక్షరం టౌన్ న్యూస్ :**
అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల గ్రామానికి చెందిన రైతు కూలీ జటావత్ నాగమణి పిడుగుపాటుకు మృతి చెందినది విషయం తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు అలాగే అధికారులతో మాట్లాడి వారికి ఆర్థిక సహాయం అందేలా చేస్తామని హామీ ఇచ్చారు ఆర్థిక సహాయం వీలైనంత త్వరగా ఆ కుటుంబానికి అందాలని అధికారులను ఆదేశించారు

## నంబర్ ప్లేట్ ,రిజిస్ట్రేషన్ లేకుండా తిరుగుతున్న 55 ద్విచక్ర వాహనాలను పట్టుకున్న ట్రాఫిక్ పోలీసులు ..ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 19 (అక్షరంన్యూస్)**
వాహనాలకు రిజిస్ట్రేషన్, నెంబర్ ప్లేట్ ఖచ్చితంగా వుండాలని, లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. శనివారం ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో నగరంలో నెంబర్ ప్లేట్ , రిజిస్ట్రేషన్ లేకుండా తిరుగుతూ పట్టుబడిన 55 ద్విచక్ర వాహనదారులతో ఏసీపీ మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇటీవల కాలంలో చైన్ స్నాచింగ్, దొంగతనాలు చేసే నిందుతులు పోలీసుల నుండి సీసీ కెమెరాల నుండి తప్పించుకునేందుకు ద్విచక్ర వాహనాల నెంబరు ప్లేట్ లను తొలగిస్తున్నారని అన్నారు. అదేవిధంగా చోరి చేసిన వాహనాలతోనే ఎక్కువ నేరాలు చేస్తున్నారని పెర్కొన్నారు. దొంగిలించిన వాహనాలు నకిలీ పత్రాలు సృష్టించి తక్కువ ధరలకు విక్రయిస్తారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఎవరైనా వ్యక్తులు వాహనాలు కొనుగోలు, అమ్మకాలు చేసినట్లతే ఖచ్చితంగా రిజిస్ట్రేషన్ మార్పు చేసుకోవాలని లేదంటే ఎదైనా నేరాలలో మీ వాహనాలు వున్నట్లు గుర్తిస్తే సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి జరిమానాలు తప్పించుకునేందుకు నెంబర్ ప్లేట్ ను వంచినా, ముగుసు వేసినా, పూర్తిగా లేకుండా చేసిన వారని గుర్తించి వారి వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు ఆవుతాయని అన్నారు. ప్రస్తుతం నంబర్ లేకుండా పట్టుబడిన వాహన పత్రాలు, చాయిస్ నెంబర్లు తనిఖీ చేస్తూ.. చోరికి గురైన వాహనాలు ఏమైనా వున్నాయో లేదో ట్రాఫిక్ పోలీసులు పరిశీలిస్తునట్లు తెలిపారు. అదేవిధంగా మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ పై మరింత దృష్టి పెట్టమని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చినా ఎంవీ యాక్ట్ కింద కేసులను నమోదు చేస్తామని, ఈ సెక్షన్ల కింద నేరం రుజువైతే జైలు శిక్ష, లేదా జరిమానా ఉంటుందన్నారు.ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు, ఆర్ ఐ సాంబశివరావు ఎస్సై రవి, సాగర్, రాము పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన.. తల్లాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 19 (అక్షరంన్యూస్)**
శనివారం సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , దగ్గుల రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో తల్లాడ టౌన్ లో 202,500 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు సత్తుపల్లి క్యాంప్ ఆఫీసులో అందరికీ అందించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ టౌన్ లబ్ధిదారులు రాణి, షేక్ సాజన్, ఈలప్రోలు ఇందిరా, షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల నివారణకు గ్రామ పంచాయతీ చర్యలు



**హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 19(అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో కొన్నిరోజులుగా వీధి కుక్కల దాడులతో జనం బెంబేలెత్తిపోయారు. ఈనెల 16 పలువురుపై కుక్కలు మూకుమ్మడిగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. కాగా గ్రామ పంచాయితీ అధికారులు కుక్కల నివారణకు ప్రత్యేక బృందాలను రప్పించి పట్టుకున్నారు. మార్కెట్ ప్రాంతంలో మాంసం వ్యర్థాలు రోడ్లపై వేయడం వల్ల కుక్కలు గుంపులుగా చేరి, వచ్చిపోయే వారిపై దాడులు చేస్తున్నాయి. మాంసం వ్యాపారులు మాంసం వ్యర్థాలు రోడ్లపై వేయకుండా గ్రామ పంచాయితీ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పకడ్బందీగా ధాన్యం కొనుగోలు చేపట్టాలి...

**జిల్లా సహకార అధికారి -జి.గంగాధర్ సోమవారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి..**

**ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో పాల్గొన్న జిల్లా సహకార అధికారి..**




**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 19 (అక్షరంన్యూస్)**
ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా సహకార అధికారి జి. గంగాధర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పిఏసీఎస్ ల ద్వారా ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా సహకార అధికారి జి. గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా సహకార అధికారి మాట్లాడుతూ,లి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించి, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని బ్యాగులు, ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని, సదరు సమాచారం ప్రత్యేక అధికారులకు తహసీల్దార్లకు అందజేయాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర పరిసరాలను శుభ్రం చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్, త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వర్షాల దృష్ట్యా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. సన్న రకాల ధాన్యం కొనుగోలు పై అదనంగా రూ. 500 ఇస్తున్న వివరాలను టామ్ టామ్ ద్వారా విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర, రైతులు తీసుకు రావాల్సిన డాక్యుమెంట్లు మొదలగు వివరాలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. సోమవారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు.సన్న రకం ధాన్యం నాణ్యత వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ధృవీకరిస్తారని అన్నారు. ఏ.ఈ.ఓ. టోకెన్ నెంబర్, ధాన్యం రకం వివరాలు, ధాన్యం పరిమాణం, నాణ్యత మొదలగు అంశాల సర్టిఫికెట్ ను పరిశీలించి కాంటా పెట్టాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హమాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వివరాలను ఆన్ లైన్ లో ఎంటర్ చేసి ట్రక్ షీట్ జనరేట్ చేయాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు అవసరం మేర పెట్టుకోవాలని అన్నారు. వర్షం వల్ల ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. సన్న వడ్లు తడిస్తే రంగు మారుతాయని, కాబట్టి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ అనుమతించిన మిల్లులకు మాత్రమే వడ్లు పంపాలని డిసిఓ అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రార్లు ఎండి. ఆసీఫ్ అన్వర్, టి. వెంకటేశ్వర్లు, ఎఫ్సిఐ టెక్నీకల్ అసిస్టెంట్ రాంచందర్, పి.ఏ.సి.ఎస్. సెక్రటరీలు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు, మానిటరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలను నమ్మించి మోసం చేసిన సిఎం రెవంత్ రెడ్డి

**ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఉన్న నీటిని గోదారిలోకి విడుదల చెయ్యాలి**

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్**



**జ్యోతి నగర్ అక్టోబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలు అమలు చేయకుండా ప్రజలను, రైతులను సిఎం రెవంత్ రెడ్డి మోసం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేసారని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ విమర్శించారు. జనగామ గ్రామంలో రైతుల సమస్యలు పరిష్కారం కోసం జనగామ గ్రామ శివారులోని గోదావరి నది ఇసుకలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలసి వారు వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులతో మాట్లాడి వారితో భోజనం చేసారు. అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ లు మాట్లాడుతూ... అబద్ధపు హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, ప్రజలను, అన్ని వర్గాల వారిని ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. ఇటీవలి కాలంలో గోదావరి నది పూర్తి స్థాయిలో ఎడారిగా మారడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఉన్న నీటిని విడుదల చేయకపోవడంతో గోదావరి నదిలోకి నీరు రావడం లేదని వెంటనే ఎల్లంపల్లి నుండి నీటిని విడుదల చేయ?లన్నారు. గతంలో గోదావరిలో నీరు ఉన్న సమయంలో రైతులు మోటార్ల ద్వారా నీటిని తీసుకునే వారని స్పష్టం చేసారు. పొలాలు కోతకు వచ్చిన సమయంలో గోదావరిలో చుక్క నీరు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రాజెక్టుల రిపేరు పేరుతో నీటిని వదలకుండా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో గోదావరి నది నిండు కుండల ఉన్నాయని, కానీ ప్రస్తుత ప్రభుత్వంలో గోదావరి నదిలు ఎడారిగా మారుతున్నాయని విమర్శించారు. ఇప్పటికే హైడ్రా పేరుతో ఎంతో మంది పేద ప్రజలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్డున పడేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి వైఖరి వాళ్ళ అన్ని వర్గాల ప్రజలు గోస పడుతున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎవరు అడగని పనులను చేస్తూ దుర్మార్గమైన పాలనా సాగిస్తున్నారని విమర్శించారు. ఎంత సేపు కేసీఆర్ ను బదనాం చేసే విధంగా మాట్లాడటం తప్ప ప్రజా సమస్యలపై మాట్లాడటం లేదాని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పోరేటర్లు జనగామ కవిత సరోజిని శ్రీనివాస్ కల్వచర్ల కృష్ణ వేణీ భూమయ్య నాయకులు గోపు అయులయ్య యాదవ్ అచ్చే వేణు తోకల రమేష్ నూతి తిరుపతి బొడ్డు రవీందర్ తోట వేణు ఆడప శ్రీనివాస్ పిల్లి రమేష్ సదానందం సట్టు శ్రీనివాస్ పొలాడి శ్రీనివాస్ రావు యాసర్ల తిమ్మెతి వెంకన్న కొడి రామకృష్ణ అల్లం అయులయ్య తదితరులు పాల్గొన్నారు

# సీటీ స్కాన్, టిఫా సేవలు వెంటనే పునరుద్దరణ చేయాలి.. సిపిఎం



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 19 (అక్షరంన్యూస్)**
ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో పేద, మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించే సీటీ స్కాన్, మరియు టిఫా సేవలను వెంటనే పునరుద్దరణ చేయాలి అని డిమాండ్ చేస్తూ శనివారం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్.కిరణ్ కుమార్ కు సిపిఎం పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు . ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా సీటీ స్కాన్ సేవలు నిలిచిపోయాయి అని, పేదలకు, మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించే సీటీ స్కాన్ ను వెంటనే అందుబాటులో తేవాలని డిమాండ్ చేశారు.ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులు, పక్షవాతం బాధితులకు, ఇతర వ్యాధులకు అత్యవసరమైన సీటీ స్కాన్ నిలిచిపోవడంతో ప్రయివేటు ఆసుపత్రికి వెళ్ళడం వల్ల ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. మహిళలకు ఉపయోగపడే టిఫా స్కానింగ్ మిషన్ పనిచేయడం లేదు అని, 30 లక్షలు ఖర్చు పెట్టినా ఉపయెగం లేకపోవడంతో మహిళలు బయట ప్రయివేటు ఆసుపత్రిలో డబ్బులు పెట్టి స్కానింగ్ చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అని చెప్పారు. సీటీ స్కాన్ కు, టిఫా స్కానింగ్ కు ఒక్కొక్కరికి మూడు వేలు పైగా ఖర్చు పెడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. గత కాలంగా త్రాగునీటి సౌకర్యం సరిగా లేదు అని వెంటనే ఈ సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గుండె సంభవించి వెంటనే ఒక పర్మనెంట్ డాక్టర్ ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు రమేష్, భద్రం, ఉపేంద్ర, సాగర్, నాగరాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఏ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుగులోత్ మహేందర్ నాయక్



**మహబూబాబాద్ జిల్లా కొత్త గూడ అక్టోబర్ 18(అక్షరం న్యూస్)**
ఉమ్మడి మండలాల్లో గంగారం కొత్తగూడ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుగులోత్ మహేందర్ నాయక్ ను ఏకగ్రీవంగా నియమిస్తూ రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడియా రాము నాయక్ శనివారం ప్రకటన విడుదల చేశారు. గత కొన్ని ఏళ్లుగా ట్రైబల్ జర్నలిస్టుల హక్కుల కోసం పనిచేస్తూ ప్రతి పోరాటంలో క్రియాశీలకంగా పాల్గొంటున్నందుకు ఆయన సేవలను గుర్తించి ఈ బాధ్యతలను అప్పగించినట్లు పేర్కొన్నారు.తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను ట్రైబల్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని మహేందర్ నాయక్ పేర్కొన్నారు. తను వర్కింగ్ ప్రెసిడెంట్ గా కావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు తేజావత్ రవి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భానోత్ వెంకన్న నాయక్, బానోత్ భగవాన్ నాయక్, రాష్ట్ర కోశాధికారి తేజవత్ బీముడు నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి

## -ఏబీవీపీ చొప్పదండి శాఖ డిమాండ్

**చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 19 (అక్షరం న్యూస్ )**




చొప్పదండి నగర శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నగర కార్యదర్శి వరుణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయాలని వరుణ్,అన్నారు. సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 7,500 కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకానికి తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుంది అన్నారు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తిచేసిన వేలమంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు. ఒకవైపు రియంబర్స్మెంటు బకాయిలు చెల్లిస్తే తప్ప మేము కళాశాలలో నడపలేని స్థితిలో ఉన్నామని ప్రైవేటు యాజమాన్యాలు మొర పెట్టుకుంటున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ పైన ఆధారపడి నడిపిస్తున్న కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయి, మధ్యలోనే కళాశాల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తుంది. ఇటు యాజమాన్యానికి అటు ప్రభుత్వానికి మధ్యలో బలవుతున్నది విద్యార్థులే. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికెట్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయి. ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ తీరు మారడం లేదు విద్యార్థుల జీవితాలు బాగుపడటం లేదు. ఉన్న విద్యాలయాలను విద్యావ్యవస్థను పటిష్ట పర్చాల్సిన ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టి వేస్తూ నూతనంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటూ యూనివర్సిటీలు అంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుంది తప్ప ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదు. ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ లోనే అవగతం అవుతుంది. సంవత్సరాల తరబడి అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్న, అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదు. ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విద్యార్థుల యొక్క హక్కు అని జ్ఞప్తికి తెచ్చుకొని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఏబీవీపీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి భీమానతిని వరుణ్ కార్యకర్తలు టౌన్ ఎస్ ఎఫ్ డి ఇన్చార్జ్ మునిగంటి వెంకటేష్ , టౌన్ హాస్టల్ ఇన్చార్జ్ అభినయ్,తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి కోల్ ఇండియా పర్సనల్ మేనేజర్ గా రఘునాధపల్లి వాసి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 19: సింగరేణి కోల్ ఎండియా కంపెనీ పర్సనల్ మేనేజర్ గా మండల కేంద్రానికి చెందిన కొయ్యడ ఉదయ్ కుమార్ ఎంపికయ్యారు. మండల కేంద్రానికి చెందిన కొయ్యడ ప్రభాకర్–లక్ష్మి దంపతుల కుమారుడు ఉదయ్ కుమార్ వేయి బి టెక్ తో పాటు ఎంబిఏ పూర్తి చేసి సింగరేణి ఆల్ ఇండియా కంపెనీ నిర్వహించిన పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చడం తో సింగరేణి కోల్ ఇండియా పర్సనల్ మేనేజర్ గా ఎంపికయ్యారు. గత సంవత్సరం ఇతని తమ్ముడు ప్రణయ్ కుమార్ ఐఏఎస్ ద్వారా కలెక్టర్ గా ఎంపికయ్యాడు. మేనేజర్ గా ఎంపికయిన ఉదయ్ కుమార్ ను మండల కేంద్రానికి చెందిన పలువురు అభినందించారు.

## నైపుణ్య శిక్షణతో ఉపాధి గ్యారంటీ ....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

–అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లలో మౌలిక వసతుల కల్పన

–ఐటిఐ భవనం రిన్నోవేషన్ పనులకు ప్రతిపాదనలు అందించాలి

–పెద్దపల్లి ఐటిఐ కేంద్రాన్ని టీ వర్క్స్ సీఈఓ తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ –19 అక్షరం న్యూస్**

జిల్లాలోని నిరుద్యోగ యువత యువకులకు నైపుణ్య శిక్షణతో గ్యారంటీ ఉపాధి అందించే దిశగా ప్రభుత్వం పటిష్ట కార్యాచరణ అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టీ వర్క్స్ సీఈఓ జోగేందర్ తో కలిసి పెద్దపల్లి ఐటిఐ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతకు ముందు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏ.టి.సి కేంద్రాలకు టీ వర్క్స్ అందించే సహకారం, ఏ.టి.సి కోర్సుల ద్వారా మార్కెట్ లో యువతకు అందే ఉపాధి అవకాశాల వివరాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను టీ వర్క్స్ సీఈఓ జోగేందర్ అందించారు. పెద్దపల్లి ఐటిఐ పరిశీలనలో ఏ.టి.సి కేంద్రాలలో ఎన్ని సీట్లు ఇప్పటివరకు భర్తీ అయ్యాయో వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మన పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం మొదటి దశలోనే 2 ఏ.టి.సి కేంద్రాలను మంజూరు చేసిందని, ఇందులో గల 6 కోర్సులకు పదవ తరగతి ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ యువకులు అక్టోబర్ 30 లోబో అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ.టి.సి కోర్సుల ద్వారా యువతకు అందే నైపుణ్యంతో మార్కెట్లో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఏ.టి.సి కేంద్రాలలో వివిధ కోర్సులకు సంబంధించి వచ్చిన సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ఐటిఐ రెగ్యులర్ కోర్సుల విద్యార్థుల హాజరు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఐటిఐ భవనం రిన్నోవేషన్ పనులకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తరగతి గదులలో లీకేజీలు ఉంటే వెంటనే వాటి నివారణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సస్పెన్షన్‌కు గురైన ఉపాధ్యాయురాళ్లపై విచారణ



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), అక్టోబరు 19:**

మండలంలోని ఖిలాషాపూర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంతో సస్పెన్షన్ కు గురైన ఇద్దరు ఉపాధ్యాయురాళ్లతో పాటు ఒక ఏఎన్ఎంపై అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ శనివారం విచారణ చేపట్టారు. కేజీబీవీలోఉపాధ్యాయురాళ్లుగా పని చేసిన కల్పన, హేమలతతోపాటు ఏఎన్ఎంగా పనిచేసిన మౌనికను విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే కారణంతో 2022లో కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేసి విధుల నుంచి తప్పించారు. సస్పెన్షన్ కు గురైన ఉపాధ్యాయురాలు కల్పనహైకోర్టునుఆశ్రయించడంతో వారిపై పునఃవిచారణ చేపట్టాల్సి వచ్చింది. విచారణలో అప్పటి విద్యార్థినుల తల్లిదండ్రులు, సిబ్బంది, తదితరుల వాంగ్మూలంలను అడిషనల్ కలెక్టర్ తీసుకుని విచారణ చేపట్టారు. కార్యక్రమ%శీ%లో జీసీడివో గౌసియా బేగం. ఎంఇవో రఘునందన్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ సునీత, ఎంపీడీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ కార్ల జర్నలిస్టుల రాష్ట్ర కోఆర్డినేటర్ గా చర్లపల్లి సురేష్

**ఓదెల/పెద్దపల్లి అక్టోబర్ 19(అక్షరం న్యూస్)**

ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన చర్లపల్లి సురేష్ గౌడ్ ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జర్నలిస్టుల విభాగము రాష్ట్ర కోఆర్డినేటర్ గానియమిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ప్రకటించారు ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ కి గుండేటి ఐలయ్య కి కృతజ్ఞతలు అన్నారు ప్రతి ఉద్యమకారులు సమస్యలను రాష్ట్ర నాయకుల దగ్గరికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు



## వైరా మున్సిపాలిటీలో

### వేగం పుంజుకున్న ఎల్ ఆర్ ఎస్ వెరిఫికేషన్...



**ఖమ్మం/ వైరా అక్టోబర్ 19 (అక్షరంన్యూస్)**

వైరా పట్టణం లో 3516 మంది వెయ్యి రూపాయల ఫీస్ తో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు చేసుకోగా ఇప్పటికే 1086 దరఖాస్తుల పరిశీలన చేసి ఫీస్ చెల్లింపు కోసం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు దారులకు సెల్ ఫోన్ ద్వారా సమాచారం అందించామని, ఇప్పటికే 30 మంది ఆన్లైన్ ద్వారా ఫీస్ చెల్లించి ఎల్ ఆర్ ఎస్ కాపీని డౌన్ లోడ్ చేసుకున్నారని వైరా కమిషనర్ వేణు తెలియజేశారు.ఎల్ ఆర్ ఎస్ %ూ% జరుగుతున్న తీరును పరిశీలించడానికి ఖమ్మం డిటిసి పిఓ ప్రసాద్ వైరా మునిసిపాలిటీ నీ సందర్శించి అధికారులకు తగు సూచనలు చేసి క్షేత్ర పరిశీలన కూడా చేశారు.దరఖాస్తు దారులకు ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపల్ కమిషనర్, కార్యాలయం లోని హెల్ప్ డెస్క్ లో తెలుసుకోవచ్చు అన్నారు. దరఖాస్తు దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.క్షేత్ర పరిశీలనలో వైరా రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, ఇరిగేషన్ ఇంజినీర్ వెంకట రామ్, టౌన్ ప్లానింగ్ అధికారి ఇటికాల భాస్కర్ పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలను సందర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ నెంబర్



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 19(అక్షరం న్యూస్)**

శనివారం ఓదెల మండలలోని కేంద్రంలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో అదేవిధంగా అంగన్వాడి కేంద్రంలో శనివారం రాష్ట్ర మహిళా కమిషనర్ నెంబర్స్ కటారి రేవతి, ఎస్ లక్ష్మి లు ఆకస్మికంగా సందర్శించినారు సందర్భంగా కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న సౌకర్యాల గురించి కిచెన్ రూమ్ పరిశీలించారు భోజన వసతులు ఎలా ఉన్నాయి విద్యార్థినిలకు పోషక ఆహారం అందిస్తున్నారా అని దానిపై పిల్లలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఎలా చదువుతున్నారు పాఠశాల పర్యావరణం విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని మహిళా శక్తి ఉన్నత స్థాయికి ఎదగాలంటే కష్టపడి ఉన్నత చదువులు చదవాలని సూచించారు అనంతరం ఓదెల తారకరామ కాలనీ అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి చిన్న పిల్లలకు అన్న ప్రసాదాలను చేయించి అలాగే గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం అలాగే చిన్న పిల్లలు ఆడే ఆట వస్తువులను పరిశీలించారు పిల్లల ఎదుగుదలకు పోషక ఆహారం తీసుకునేలా చూడాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్స్ కటారి రేవతి రావు, ఎస్ లక్ష్మి వారి వెంట మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ అంగన్వాడి సూపర్వైజర్ ఉమాదేవి, ఎస్ ఓ జ్యోతి అంగన్వాడీ టీచర్ లు పిట్టల ఉమా, స్వరూప ఉపాధ్యాయురాలు ఆయాలు పాల్గొన్నారు

# టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సతీమణి స్టన్నింగ్ లుక్



అల్లు అర్జున్ ని పెద్ద తెరపై స్టైల్ ఐకాన్ గా ఆవిష్కరించారు సుకుమార్. ఆర్య, ఆర్య 2 సినిమాలతో బన్నీ ఇమేజ్ ని మార్చేసిన ఘనత సుక్కూ సొంతం. అదంతా సరే కానీ.. సుకుమార్ వైఫ్ తబిత మేకోవర్ కూడా అంతే ఆశ్చర్యపరుస్తోంది. తన భర్త సుక్కూ ఇచ్చిన స్ఫూర్తి అని అనాలో ఏమో కానీ, తబిత స్టైల్ ఐకాన్ గా మారిపోయారు. రెడ్ శారీలో స్లీవ్ లెస్ బ్లౌజ్ ధరించి ఫ్యాషనిస్టాను తలపిస్తున్నారు.బాలీవుడ్ వైఫ్స్ లో షాహిద్ కపూర్ సతీమణి మీరా చోప్రా, టాలీవుడ్ వైఫ్స్ లో బన్ని వైఫ్ స్నేహారెడ్డి ఇంత స్టైల్ గా కనిపించారు. కానీ ఇప్పుడు ఇలా ఒక టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ వైఫ్ అంతకుమించి స్టైలిష్ గా కనిపించడం ఆశ్చర్యపరుస్తోంది. రెండు రోజుల క్రితం క్రూయిజ్ షిప్ పార్టీలో క్రూయిజ్ పై నుంచి అందమైన ఫోటోగ్రాఫ్స్ బంచ్ ని షేర్ చేసిన తబిత దీనికి లవ్ యు జిందగీ పాటను బ్యాక్ గ్రౌండ్ లో చేర్చారు. క్రూయిజ్ పార్టీలో తబిత ఎంతో స్టైలిష్ గా కనిపించారు. ఇంతలోనే ఇప్పుడు ఈ కొత్త ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లోకి వచ్చింది.ప్రస్తుతం గ్రీస్ లో విహారయాత్రను ఆస్వాధిస్తున్న తబిత అక్కడి నుంచి ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాల్లో షేర్ చేస్తున్నారు. అవన్నీ వైరల్ గా మారుతున్నాయి. ఇప్పుడు రెడ్ శారీ డిజైనర్ బ్లౌజ్ లో ఉన్న ఫోటోగ్రాఫ్స్ అంతే వైరల్ గా మారుతున్నాయి.మీరంతా నన్ను ప్రేమించినందుకు దేవునికి ధన్యవాదాలు! ఈ మృధువైన ఆశీర్వాద జీవితానికి నేను చాలా కృతజ్ఞురాలిని. నా జీవితంలోని ఈ దశలో కంటే నేను ఎప్పుడూ సంతోషంగా, ఎక్కువ ఆత్మవిశ్వాసంతో లేను. ఇంతకుమించిన గొప్ప పీస్‌ని అనుభవించలేదు. నేను ముఖ్యమైన వాటిపై ఎక్కువ శ్రద్ధ వహించడం.. పట్టింపు లేని వాటిపై తక్కువ శ్రద్ధ వహించడం నేర్చుకున్నాను! నేను జీవితాన్ని ప్రేమిస్తున్నాను... జీవితం నన్ను తిరిగి ప్రేమిస్తుంది. వారు చెప్పినట్లు, జీవితం నిజంగా నలభైకి ప్రారంభమవుతుంది. అప్పటి వరకు.. మీరు పరిశోధన చేస్తున్నారు. కాబట్టి 40కి శుభాకాంక్షలు! అని రాసారు. తబిత 40వ పుట్టినరోజును ఇలా గ్రీస్ లో ప్లాన్ చేసారని దీనిని బట్టి అర్థమైంది.

## సనాతన హిందూ ధర్మాన్ని రక్షించాలి వి హెచ్ పి డిమాండ్...!

- దిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందించిన విశ్వ హిందూ పరిషత్ సభ్యులు



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ - 19 (అక్షరం న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలో గత 15 రోజుల నుంచి హిందూ దేవి- దేవతల ఆలయాలను పై మరియు పండగల పై తీవ్రవాదులు దాడులు చేయడం వల్ల హిందూ మనోభావాలు దెబ్బతింటున్నాయి కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మతోన్మాదులపై చట్టరీత్యా చర్యలు తీసుకుని హిందువుల ఆలయాలను ,సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని డిప్యూటీ తాసిల్దార్ కు విశ్వ హిందూ పరిషత్ వేములవాడ తరపు న వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలోగడప కిషోర్ రావు, నాగుల రాములు గౌడ్ గౌరీశెట్టి శ్రీనివాస్,హరీష్, కొమురవెల్లి వికాస్,ఆడేపు శ్రీనివాస్,రాజేందర్ఆందస్ శ్రీనివాస్,నాంపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనుల భూ సేకరణకు 6.96 కోట్లు మంజూరు...!

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ - 19 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ తిప్పాపూర్ వద్ద హై లెవెల్ బ్రిడ్జి భూసేకరణ నిమిత్తం ప్రభుత్వం 6 కోట్ల 96 లక్షల నిధులను మంజూరు చేసి కలెక్టర్ ఖాతాలో జమ చేసిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2015 లో ప్రారంభమైన వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు భూసేకరణ నిధులు కేటాయించకపోవడంతో గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లగా భూసేకరణ నిమిత్తం 6 కోట్ల 96 లక్షల నిధులు మంజూరు జిల్లా కలెక్టర్ పిడి ఖాతాలో జమ అయ్యాయని తెలిపారు. ఈ హై లెవెల్ బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభించి పూర్తి చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## పేదల బియ్యం పక్కదారి



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 19 అక్షరం న్యూస్: పేదలకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం అక్రమంగా తరలిపోతున్న రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకతులు చోటు చేసుకుంటున్నాయి పట్టించుకునే వారే కరువయ్యారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పేదవాళ్ల ఆకలి తీర్చేందుకు రేషన్ బియ్యం పథకాన్ని ప్రారంభించి రేషన్ దుకాణాల ద్వారా ప్రతి నెల పంపిణీ చేస్తున్న పల్లెల్లో మాత్రం రేషన్ బియ్యం యదేచ్చగా పక్కదారి పడుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రతినెల బియ్యం కోట వచ్చిందంటే బియ్యం కావాలా పైసలు కావాలా అంటూ పల్లెల్లో యదేచ్చగా ఇటువంటి దందా నడుస్తున్న సంబంధిత అధికారులు మాత్రం ఏమి పట్టనట్లు ఉంటున్నారు అంటే వారికి ఎంతవరకు ముడుపులు ముడుతున్నాయో దీన్నిబట్టి స్పష్టంగా అర్థమవుతుందని ఆయా గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు. మారుమూల గ్రామ ప్రాంతాల్లో నైతే రాత్రి వేళల్లో యూరియా సంచులలో చిన్నచిన్న మూటలు కట్టి ఊరు పొలిమేర వద్దకు తీసుకువచ్చి పెద్ద వ్యాన్లో తరలిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇంత మొత్తంలో దందా జరుగుతున్న ఏ ఒక్కనాడు కూడా అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు అంటే వారి ప్రమేయం ఎంతో ఉంది ఆడంలో అతిశయోక్తి లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పల్లెల్లో బియ్యాన్ని పక్కదారి పట్టకుండా చూసి ప్రభుత్వ పథకానికి పంగనామాలు పెట్టకుండా చూడాలని పలువురు కోరుకుంటున్నారు.

## మాజీ క్రీడాకారుడు ముస్తఫా కు ఘన సన్మానం



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 19, అక్షరం న్యూస్.

మాజీ వాలీబాల్ క్రీడాకారుడు ముస్తఫాను వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్యాల రవీందర్ మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు ఆధ్వర్యంలో శనివారం రోజు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా తన జీవితాన్ని క్రీడలకు అంకితం చేసిన గొప్ప క్రీడాకారుడని ముస్తఫా ను కొనియాడారు. యువ క్రీడాకారులు ముస్తఫా ను ఆదర్శంగా తీసుకొని తమ క్రీడా జీవితాన్ని ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. క్రీడా రంగంలో ఎందరో క్రీడా కారులకు ఆదర్శంగా నిలిచిన తమ మిత్రుడుముస్తఫాను సత్కరించడం తనకెంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెగోలపు అబ్బయ్య గౌడ్, కుమార్ కిషోర్,తిరుపతి, రాజలింగం, సాయిరి మహేందర్, ఓదెల సీనియర్ పాత్రికేయులు నరసన్న తో పాటు యువ క్రీడాకారులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలి...!

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.
- జిల్లాలోని యువతీ యువకులకు స్వయం ఉపాధి రంగాలలో రుణాలు మంజూరు చేయాలి.
- ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి బ్యాంకర్లు కృషి చేయాలి.
- సామాన్యులకు అవసరమైన చిన్నచిన్న రుణాలను బ్యాంకర్లు సకాలంలో అందించాలి.
- ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు సహకరించాలి.
- రుద్రంగి, మల్యాల, నిజామాబాద్ గ్రామాలలో నూతన బ్యాంకులు ఏర్పాటు చేయాలి.
- బ్యాంకర్లతో నిర్వహించిన డి.సి.సి./ డి.ఎల్.ఆర్.సి జూన్ త్రైమాసిక సమావేశంలో జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొన్న ప్రభుత్వ విప్.



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ - 19 (అక్షరం న్యూస్):

జిల్లాలోని ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ అయ్యే విధంగా చూడాలని, మారుమూల ప్రాంత గ్రామాలకు కూడా బ్యాంకు సేవలు అందాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బ్యాంకర్లతో నిర్వహించిన డి.సి.సి, /డి.ఎల్.ఆర్.సి జూన్ త్రైమాసిక సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,మన జిల్లాలో ఉన్న జనాభాకు అనుగుణంగా బ్యాంకుల సంఖ్య ఉందా పరిశీలించాలని , ప్రజలకు బ్యాంకింగ్ సేవలు చేరువ చేసే దిశగా మన జిల్లాలో ఉన్న రుద్రంగి, మల్యాల, నిజామాబాద్ గ్రామంలో నూతన బ్యాంక్ లు అవకాశం మేరకు ఏర్పాటు చేయాలని, రానున్న 3 మాసాలలో జిల్లాలోని యువతీ యువకులకు స్వయం ఉపాధి రంగాలలో అభివృద్ధి చెందేలా మరియు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి సుమారు 1000 మందికి రుణాలు అందజేయాలని బ్యాంకర్లను కోరారు.

ప్రతి గ్రామం 500 నివాసాలు గల జనావాసం, 5 కిలోమీటర్ల రేడియస్ లో బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. రుద్రంగి, మల్యాల, నిజామాబాద్ గ్రామాలలో మంచి జనాభా ఉందని, ఇక్కడ బ్యాంకింగ్ సేవలు ప్రారంభిస్తే ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు.

ప్రజలకు బ్యాంకుల ద్వారా అందిస్తున్న వివిధ రకాల రుణాలు తదితర అంశాలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, ప్రజల అనవసరంగా మైక్రో ఫైనాన్స్ కంపెనీలు, లోన్ యాప్ ల నుంచి రుణాలు తీసుకోవాల్సిన పరిస్థితి రాకుండా ఉంటుందని ప్రభుత్వ విప్ అభిప్రాయపడ్డారు. బ్యాంకర్లు నిర్వహించే అవగాహన కార్యక్రమాలపై ఒకరోజు ముందుగానే అక్కడ సమాచారం అందజేయాలని,బ్యాంకర్లు మానవత దృక్పథంతో సైతం పని చేయాలని సూచించారు.

సామాన్యులకు బ్యాంకు లావాదేవీల పట్ల మరింత అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం స్వయం సహాయక మహిళా సంఘాలకు రుణాల మంజూరు సకాలంలో చేయాలని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మెప్మా తరపున వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు వచ్చే ప్రతిపాదనలు పరిశీలించి రుణాలు త్వరగా అందేలా చూడాలని అన్నారు.వేములవాడ దేవాలయం దగ్గర చిన్న చిన్న దుకాణాలు, వ్యాపారాలు నడిపే వ్యక్తులు బయట 3 శాతం, 5 శాతం వడ్డీలకు వ్యాపార నిమిత్తం అప్పులు తీసుకుంటున్నారని, వీరిని గుర్తించి పీఎం స్వానిధి క్రింద రుణాలు అందజేయాలని బ్యాంకర్లకు ప్రభుత్వ విప్ సూచించారు. రుద్రంగిలో కెనరా బ్యాంక్ , మల్యాల లో యు బి ఐ, నిజామాబాద్ గ్రామాలలో ఎస్బిఐ బ్యాంక్ బ్రాంచ్ లు ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వ విప్ ప్రతిపాదించగా, దానికి బ్యాంకర్లు సుముఖము వ్యక్తం చేసి వారి హెడ్ ఆఫీస్ పర్మిషన్ తీసుకొని త్వరలో బ్యాంకులు ప్రారంభిస్తామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝులి మాట్లాడుతూ,ప్రజలలో ఆర్థిక అక్షరాస్యత పెంచే దిశగా బ్యాంకర్లు విస్తృతంగా క్యాంపులు నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత, మహిళా సంఘాలకు అవసరమైన శిక్షణ అందించి బ్యాంకు లింకేజీ ద్వారా స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు దిశగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా పరిశ్రమల అధికారులు బ్యాంకర్లతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

ప్రగతి - సోషల్ సెక్యూరిటీ పథకాల పై గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కల్పించాలని, అర్హులైన జన్ ధన్ ఖాతాదారులందరికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి బీమా పథకాలు అందేలా చూడాలని , రాబోయే 3 నెలల కాలంలో అర్హులైన ఖాతాలను గుర్తించి వారికి పి.ఎం.ఎస్.బి.వై, పి.ఎం.జె.జె.బీ.వై పథకాలు వర్తింపజేయాలని అన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పంట రుణాల కింద 2024-25 సంవత్సరానికి 77,425 ఖాతాలకు 1519 కోట్లు పంపిణీ చేయాల్సి ఉండగా, జూన్ చివరి నాటికి 14,476 ఖాతాలకు 201 కోట్లు మాత్రమే పంపిణీ చేయడం జరిగిందని, రుణమాఫీ ప్రక్రియ ముగుస్తున్నందున రుణాల రెన్యువల్ పూర్తి చేసి నిర్దేశిత లక్ష్యాన్ని సాధన దిశగా కృషి చేయాలని అన్నారు.

వ్యవసాయ టర్మ్ రుణ లక్ష్యం 421 కోట్లకు గాను 135 కోట్లు మాత్రమే అందజేయడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ బ్యాంకులు వ్యవసాయ టైం రుణ లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసిఐసీ బ్యాంకు వ్యవసాయ టర్మ్ రుణ లక్ష్యాల పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. చిన్న ,సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు రుణాల పంపిణీ నిర్దేశించిన లక్ష్యంలో 32 శాతం మాత్రమే పూర్తి చేశామని తెలిపారు. మహిళా సంఘాలకు అందించే రుణాల పరిమితిని 20 లక్షల వరకు పెంచడం జరిగిందని దీని ప్రకారం రుణాల పంపిణీ బ్యాంకర్లు చేయాలని కలెక్టర్ సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలకు నిర్దేశించుకున్న లక్ష్యాల ప్రకారం రూరల్ సెర్ప్ ద్వారా 56.37 శాతం, మెప్మా ద్వారా 30.82 శాతం రుణాలు పంపిణీ చేశామని అన్నారు. ప్రధానమంత్రి స్వానిధి పథకం కింద వీధి వ్యాపారులకు రుణ సౌకర్యం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని, సిరిసిల్లలో నేత కార్మికులకు, వేములవాడ దేవాలయం పరిసరాల్లోని వ్యాపారులను, మార్కెట్ యార్డ్ దగ్గర, ఉన్న చిన్న చిన్న వ్యాపారులను పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది సర్వే నిర్వహించి వారి రోజు అవసరాల నిమిత్తం పీఎం స్వానిధి క్రింద మరియు ఇతర రుణాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద సెప్టెంబర్ నాటికి 59 ప్రాజెక్టులకు 2 కోట్ల 99 లక్షల రుణాలు అందించడం వల్ల 855 మన యువకులకు ఉపాధి కల్పన జరిగిందని, ముద్రా యోజన పథకం ద్వారా జూన్ చివరి నాటికి 1551 యూనిట్లకు 25 కోట్లతో 94 లక్షల రుణాలు అందించామని అన్నారు. పి.ఎం.ఎఫ్.ఎం.ఈ. క్రింద ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమను ప్రోత్సహించే దిశ ప్రస్తుతం ఉన్న యూనిట్ల విస్తరణకు, నూతన యూనిట్ల గ్రౌండింగ్ చర్యలు తీసుకోవాలని అన్నారు. పి.ఎం.ఎఫ్.ఎం.ఈ. క్రింద ఇప్పటివరకు 648 దరఖాస్తులు రాగా 267 రుణాలు మంజూరు చేయడం జరిగిందని, వీటిలో 213 రుణాల పంపిణీ పూర్తి అయిందని, 299 దరఖాస్తులు తిరస్కరించామని అధికారులు తెలిపారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పరిధిలో రుణాలు మంజూరు చేసినప్పటికీ 32 మంది దరఖాస్తు దారులకు రుణాలు పంపిణీ చేయకపోవడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. మంజూరు చేసిన రుణాలను వేగవంతంగా పంపిణీ చేసి యూనిట్ త్వరగా గ్రౌండ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

రుణమాఫీ ప్రక్రియకు సంబంధించి జిల్లాలోని 43 వేల 770 రైతులకు 346 కోట్ల 63 లక్షల సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని, ఇప్పటివరకు 40 వేల 331 రైతులకు 324 కోట్ల 45 లక్షల 2011 పూర్తయిందని, పెండింగ్ రెన్యువల్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2 వేల పాడి పశువుల యూనిట్లను 70 శాతం సబ్సిడీ, 30 శాతం బ్యాంకు లింకేజ్ రుణాలతో పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించి మొదటి దశలో 619 యూనిట్ల పంపిణీ పరిపాలన అనుమతులు మంజూరు చేసిందని, ఇప్పటి వరకు 236 యూనిట్ల గ్రౌండ్ చేశామని అన్నారు. మొదటి దశలో మంజూరు చేసిన పాడి పశువుల యూనిట్ల సబ్సిడి సోమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని, ఎస్సి అధికారులు బ్యాంకర్లు సమన్వయంతో పని చేసి సంబంధిత లబ్దిదారులచే పాడి పశువుల యూనిట్ త్వరగా గ్రౌండ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్, ఆర్.బీ.ఐ ఎల్.డి.ఓ సాయి తేజ రెడ్డి, నాబార్డ్ డీడీఎం దిలీప్ చంద్ర, యు .బి. ఐ. డీజీఎం అపర్ణ రెడ్డి, వివిధ బ్యాంక్ కంట్రోలర్లు, మేనేజర్లు, సంబంధిత జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితోనే కుల గణన

- బీసీ లో ప్రయోజనాలను కాపాడుతున్న మంత్రి పోన్నం
- మంత్రిని సన్మానించిన తాడూరి శ్రీమన్నారాయణ

పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 19 అక్షరం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ బీసీ కుల గణన బీసీల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేస్తున్న కృషిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ అభినందించారు సోమవారం హైదరాబాద్ లో మంత్రి నివాసంలో పొన్నం ప్రభాకర్ గౌడ్ ను శాలువాతో సత్కరించి పూల బోకే తాడూరు శ్రీమన్నారాయణ అందించారు ఈ సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ మరియు స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లపై చర్చించారు

రాష్ట్రంలోని రెండున్నర కోట్ల బీసీ వర్గాల ప్రజలు అస్తిత్వ సంక్షోభ పరిష్కారములో మంత్రి పొన్నం ప్రభాకర్ పాత్ర కీలకమైందని అన్నారు బీసీ సమాజానికి ఆర్థిక పరిపుష్టి కలిగించే బిసి కులగనన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం రాజకీయ ఆర్థిక సామాజిక అసమానతలను తుడిచిపెట్టేయడానికి నాంది పలుకుతుందని పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ గౌడ్ ఈ సమయంలో ఉండడం బీసీల ప్రయోజనాల కు అడ్డుపడే వారి ఆటలు సాగనివ్వడం లేదని అన్నారు స్థానిక సంస్థలు బీసీల రిజర్వేషన్లు పెంపుదల వల్ల రాజ్యాధికారంలో భాగస్వామ్యం అవడంతో బీసీలలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని తెలిపారు బీసీల ప్రయోజనాలు సమస్యల పరిష్కారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ద్వారానే పరిష్కరింపబడుతాయని సంపూర్ణ విశ్వాసంతోషాలు బీసీలు ఉన్నట్లు పొన్నం ప్రభాకర్ దృష్టికి తాడూరి శ్రీమన్నారాయణ తీసుకెళ్లడం జరిగింది అన్నారు



# ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధానమంత్రి ఫోటోలు పెట్టాలి



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 19 అక్షరం న్యూస్

భారతీయ జనతా పార్టీ నాయకులు పల్లె సదానందం మరియు బెజ్జంకి దిలీప్ కుమార్ విలేకరుల సమావేశం శనివారం రోజున నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పల్లె సదానందం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయంలో నరేంద్ర మోడీ ఫోటోను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ని కోరడం జరిగింది రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలలో కీలకపాత్ర కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిదుల ద్వారానే జరుగుతుందని కేవలం పక్షపాత ధోరణితో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయంలో కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోల తోనే సరికొచ్చుకుంటున్నారని కానీ కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారానే రాష్ట్రం అభివృద్ధి కీలక భాగస్వామ్య ఉందని నరేంద్ర మోడీ ఫోటోను ఇకనైనా అన్ని కార్యాలయల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం చేతి వృత్తుల వారిని ప్రోత్సహించడానికి తీసుకొచ్చిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కార్యక్రమంతో ప్రోత్సహిస్తూ వారికి లోన్లను ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వడం జరుగుతుంది కానీ పెద్దపల్లిలో బ్యాంకర్లు లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తూ వివిధ రకాలైన షరతులను విధిస్తూ వారి లోన్లకు రాకుండా అడ్డుపడుతున్నారని ఇకనైనా అధికారులు స్పందించి లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్న బ్యాంకర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు బెజ్జంకి దిలీప్ కుమార్ మాట్లాడుతూ పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం ఉమ్మడి నిజామాబాద్ కరీంనగర్ మెదక్ అదిలాబాద్ జిల్లాల్లో జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం ద్వారా ఎలాంటి అవగాహన కార్యక్రమాలను జరపకపోవడం దురదృష్టకరం అని అన్నారు ఇకనైనా అధికారులు స్పందించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు అలాగే వచ్చేనెల నవంబర్ 6 పట్టభద్రుల నమోదు కార్యక్రమానికి చివరి రోజు అని పట్టభద్రులు తమ యొక్క ఓటరు నమోదు పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో విద్యపై నిర్లక్ష్యల ధోరణి చూపిస్తుందని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తుతున్నప్పటికీ స్కాలర్షిప్ లు ఫీజు రీ ఎంబెర్సిమెంట్ ఇప్పటివరకు విడుదల చేయక పోవడం చాలా బాధాకరం అన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి స్కాలర్షిప్ లు ఫీజు రీ ఎంబెర్సిమెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో పర్ష సమ్మయ్య శివంగారి సతీష్ ములుగురి రాజా వీరు రాజం కొమురయ్య వేల్పుల వెంకటేష్ శ్రీనివాస్ యాదవ్ మొండెడ్డుల జగన్ బండ కరుణాకర్ అనిల్ కుమార్ రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

- **చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి.**
- **జడ్జి దుర్గం గణేష్**

సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), అక్టోబరు 19, అక్షరం న్యూస్.




విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని దుబ్బపల్లి నిగమ ఇంజనీరింగ్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలనే ఉద్దేశ్యంతో చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా మండల న్యాయ సేవాదికార సంస్థ పనిచేస్తుందని అన్నారు. నేరాలు అదుపు చేయడంలో విద్యార్థులు తమ వంతు బాధ్యత తీసుకోవాలని సూచించారు. కళాశాలలో ర్యాగింగ్ చేయడం నేరమని అన్నారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ సమాజంలో తమ కంటూ మంచి గుర్తింపు వచ్చేలా విద్యార్థులు లక్ష్యం వైపు పయనించాలని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు అయితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం నిగమ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో జడ్జి దుర్గం గణేష్ తో పాటు న్యాయవాదులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏజీపీ ఆవుల లక్ష్మీరాజం, లోక్ అదాలత్ సభ్యులు పబ్బతి లక్ష్మీకాంతరెడ్డి, న్యాయవాదులు మేకల తిరుపతి రెడ్డి, వోడ్నాల రవీందర్, నిగమ కళాశాల చైర్మన్ గోపాల్ రెడ్డి లతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు పాలాభిషేకం



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 19(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని రూపు నారాయణపేట గ్రామం నుండి ఇందుర్తి గ్రామం వరకు రెండు కోట్లతో బీటి రోడ్డు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా రూపు నారాయణపేట గ్రామంలో. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మూల ప్రేమ్ నగర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు,

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూగ్రామాల అభివృద్ధి దాత ఎమ్మెల్యే విజ్జన్న గెలిచినప్పటినుండి అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా. గ్రామాల అభివృద్ధి కి కృషి చేస్తున్న విజయ రమణారావుకు ఓదెల మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. గత పది సంవత్సరాలు ఓదెల మండలం అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే విజ్జన్న గెలిచినప్పటినుండి అభివృద్ధికి కృషి చేస్తున్నాడని స్వతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు మారుమూల గ్రామాలైన చానకొండ గొల్లపల్లి రూప్ నారాయణపేట చిన్న చిన్న గ్రామాలు వెనకబడి ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే విజయ రమణారావు ఎం ఎల్ ఏ అయినా తర్వాత ఇలాంటి గ్రామాలను ప్రపంచానికి తెలియజేయడం కోసం ఎమ్మెల్యే అనేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నాడని ప్రతి పల్లెకు ప్రతి గ్రామానికి లింకు రోడ్లు ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తున్నారని బాయమ్మ పల్లె నుండి జీలకుంట వరకు వయా భీమర పల్లె పందిళ్ల వరకు కొమిర గ్రామ జక్కుల పల్లె నుండి మల్లికార్జున ఆలయం వరకు ఓదెల డి 86 కెనాల్ నుండి జీలకుంట రోడ్డు వరకు కెనాల్ మీద రోడ్డు నిర్మాణం చేయడం అదేవిధంగా 22 గ్రామాల లింకు రోడ్లు నిర్మాణాలు చేసి మండలాన్ని ఒక ఆదర్శవంతమైన మండలంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే ఉన్నారని తప్పకుండా ఎమ్మెల్యే విజయ రమణారావు ఆలోచనలకు తగ్గట్టుగా మనమందరం ఎమ్మెల్యేకు సహకరించి మన గ్రామాలను అభివృద్ధి చేసుకోవడం కోసం మన వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు. మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ అంకం రమేష్ మాజీ ఎంపిటిసి నీర్ల శ్రీనివాస్ ముదిరాజ్ ముదిరాజ్ సింగిల్ విండో డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్ నాయకులు పడాల రాజు కంకణాల భాస్కర్ రెడ్డి రెడ్డి రజనీకాంత్ కట్కూరు సమ్మిరెడ్డి మాజీ ఎంపిటిసి రాగిడి రవీందర్ రెడ్డి రాపర్తి మల్లేష్. జక్కుల వెంకటస్వామి ఆజక రవి. గుర్రం రాములు జిలక .సంతు అరెల్లి కృష్ణ వెంకటేష్ తోపాటు. వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది



**పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్**

జ్యోతి నగర్ అక్టోబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన 6 మంది అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ గారు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్ లు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.



## గాయత్రి విద్యానికేతన్ లో విద్యార్థులకు మోటివేషన్ ప్రోగ్రామ్



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 19 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ ఆధ్వర్యంలో సిరి ఫంక్షన్ హాల్ లో ప్రముఖ సైకాలజిస్ట్, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ అయిన తిరునగరి శ్రీహరి గారిచే విద్యార్థినీ విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ స్వాగత ఉపన్యాసంతో ప్రారంభించారు ఈ సందర్భంగా శ్రీహరి విద్యార్థినీ విద్యార్థులకు పలు ప్రేరణ కలిగించే కథలను చెప్పి వారిలో స్ఫూర్తిని నింపారు అలాగే పిల్లలు ఎలాంటి ప్రవర్తన అలవర్చుకోవాలి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పెద్దలతో ఎలా ప్రవర్తించాలి భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే పిల్లలలో ఉండాల్సిన మంచి లక్షణాల గురించి వివరించారు తన ఉపన్యాసంలో పిల్లలను భాగస్వాములను చేస్తూ వారితోనే పలు విషయాలను చెప్పిస్తూ మిగతా పిల్లలకు కూడా మన ఆలోచనా విధానం ఎలా ఉంటే మనల్ని అందరూ గుర్తిస్తారు అనే విషయాలను వారు ప్రత్యక్షంగా నేర్చుకునేలా వివరించారు పిల్లలు ఏకాగ్రతతో టీచర్లు చెప్పిన పాఠాలను విని మళ్ళీ ఒకసారి చదువుకుంటే అది చాలా రోజులు గుర్తుండి పోతుందని అందుకే పిల్లలంతా తమ లక్ష్యాలను చేరుకోవాలంటే పట్టుదల క్రమశిక్షణ ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు మనల్ని మనం నమ్మితే ఫలితాలు అద్భుతంగా ఉంటాయని అన్నారు. అందుకే ముందుగా మన పట్ల మనకి నమ్మకం ఉండాలన్నారు అనంతరం గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కాలంలో పిల్లలంతా సోషల్ మీడియా ప్రభావంతో తమ చదువుని నిర్లక్ష్యం చేస్తూ తమ ప్రవర్తన క్రమశిక్షణ లేకుండా తయారవుతున్నారు అని ఈ రకమైన మోటివేషన్ క్లాసెస్ నిర్వహించడం వల్ల వారు కొంతనైన మారి సమాజం గర్వపడే స్థాయికి ఎదగాలనే ఒక ఆశయంతో శనివారం రోజున ప్రముఖ మోటివేటర్ శ్రీహరిచే కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపి పిల్లలకి అద్భుతమైన విషయాలను చెప్పి వారిలో మార్పు వచ్చేలా కృషి చేసిన శ్రీహరి కి కృతజ్ఞతలు చెప్పారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## ఎస్.జి.ఎఫ్. ఉమ్మడి జిల్లా వాలీబాల్ క్రీడా పోటీలు..




సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 19. అక్షరం న్యూస్.

సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు, వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు శనివారం రోజు ప్రారంభమయ్యాయి. జిల్లా డివైఎస్ఓ సురేష్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, ఎస్సై శ్రావణ్ కుమార్ క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కరు ఆడడం వలన విజయం సాధ్యం కాదని జట్టు మొత్తం కలిసికట్టుగా రాణిస్తేనే విజయం సాధ్యమవుతుందని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని, గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, అన్నారు. క్రీడల వలన ఏకాగ్రత పెరుగుతుందని, క్రీడాకారులు రాణించి జాతీయస్థాయిలో ఆడాలని సూచించారు. గెలుపొందిన క్రీడాకారులకు ప్రముఖులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి, పెద్దపల్లి ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్, కరీంనగర్ వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి గిన్నె లక్ష్మణ్, జగిత్యాల వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి కృష్ణారెడ్డి, కరీంనగర్ పేట కార్యదర్శి యూనిస్ పాషా, పెద్దపల్లి పేట కార్యదర్శి దాసరి రమేష్, అధ్యక్షుడు సురేందర్, ఫిజికల్ డైరెక్టర్స్ ప్రభాకర్, సతీష్, ప్రసాద్, కుమార్, ప్రణయ్, రూప, ఖాజాబీ, సత్యం, సతీష్, సోమశేఖర్, ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు అబ్బయ్య గౌడ్, సాహిరి మహేందర్, కుమార్ కిషోర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మూడవ రోజు కొనసాగిన ప్రవచనాలు



జ్యోతి నగర్ అక్టోబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి మంగళా శాసనాలతో శ్రీమాన్ ఉ!! వే!! తూపురాణి రమణీ రంగా చార్యుల ఆధ్వర్యం లో జ్యోతినగర్ ఎన్ .టీ.పి.సి. వైకుంఠపురం లోని శ్రీ భూ నీలా సమేత శ్రీ వేంకటేశ్వర వారి ఆలయం లో శనివారం మూడవ రోజు కూడా ప్రవచనాలు కొనసాగాయి. ఈ నెల 17వ తారీఖు నుండి 27 తారీఖు వరకు శ్రీమత్ సుందరకాండ పారాయణ సహిత ప్రవచనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు..ఈ మహోత్సవం లో పారాయణ దారులు శ్రీమాన్ తూపురని లక్ష్మణా చార్యులు ,ఆలయ అర్చకులు శ్రీమాన్ వానమామలై రామా చార్యులు,శ్రీమాన్ వంశీ కృష్ణమా చార్యులు,శ్రీమాన్ భరద్వాజ్ , వికాస తరంగని,శ్రీ విష్ణు సహస్రనామ సమితి సభ్యులు మరియు భగవద్ బంధువులు పాల్గొన్నారు. ఉదయం సాయంత్రం ఈ ప్రవచనాలు జరుగు తున్నాయి.

# రైతు ప్రభుత్వం అని చెప్పి రైతుల గొంతు కోసిన ప్రభుత్వం

**బిఆర్ఎస్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 19 అక్షరం న్యూస్

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ను ఇవ్వదని కెసిఆర్ ముందునుండి హెచ్చరిస్తున్నారు ఈ రోజు అదే నిజమైందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు పంట వేసిన రైతుకే రైతు భరోసా ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించినట్టుగా మంత్రి తుమ్మల కీలక ప్రకటన చేసి రైతులను నమ్మించి గొంతు కోసిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు రైతు భరోసా కోసం ఎదురుచూసి ఎదురుచూసి కళ్ళు కాయలు కాచిన రైతులు పంటలు కోతలు కోసి కల్లాలకు వద్దకు వడ్లు తీసుకెళ్లే సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రెస్ మీట్ పెట్టి రైతు భరోసా ఈ పంటకు ఇవ్వలేమని వచ్చే పంటకు చూస్తామని ఇంత దారుణంగా రైతుల నమ్మించి గొంతు కోశారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మూడు పంటలకు ఒక పంటకు రైతు బంధు కేసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిందే అని అన్నారు మీగత రెండు పంటలకు ఎగబెట్టిందని ఈ రేవంత్ సర్కార్ అని అన్నారు ఆనాడు పెద్ద పెద్ద మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి రైతులకు ఏం సమాధానం చెప్పాలో తెలిపాలి అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 10 వేలు కాదు రైతు భరోసా కింద 15 వేలు ఇస్తాం కౌలు రైతులకు రైతు కూలీలకు ఇస్తాం అని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను వంచించి మోసం చేసిందని ఈరోజు వాళ్ళ నిజస్వరూపం బయటపడిందని కొప్పుల ఈశ్వర్ అన్నారు రైతులు తీసుకున్న రుణమాఫీ ఏక కాలంలో చేస్తమని అనేక వాయిదాలు పెడుతున్నారని రైతు భరోసా అందరికీ ఇస్తామని ఇప్పుడు చేతులెత్తేసిందని తెలిపారు ఇప్పటికైనా రైతులోకం ఆలోచించాలన్నారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొంతు విప్పాలని ఎందుకంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క కార్యక్రమాన్ని అమలు చేయకుండా మాయమాటలు దొంగ మాటలు చెప్పి తప్పించుకుంటూ రోజుకొక్క మాట పూటకొక్క మాట చెబుతున్నారని మండిపడ్డారు

# నాటుసారా తయారీ ప్రాంతాలపై విరుచుకుపడిన ఎక్సైజ్..

- మూడు తండాల్లోను, కల్వ కుర్తి పట్టణంలో దాడులు
- 23 లీటర్ల నాటుసారా, 30కిలోల అలం స్వాధీనం



నాగర్ కర్నూల్ అక్టోబర్ 19(అక్షరం న్యూస్ )

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి ప్రాంతంలో మూడు తండాల్లోను, పట్టణంలో ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ డిటిఎఫ్ , ఎక్సైజ్ పోలీసులు మూకుమ్మడిగా శనివారం దాడులు నిర్వహించారు. హైద%-%రాబాద్‌కు చెందిన ఎస్ టి ఎఫ్ టీమ్, నాగర్‌కర్నూల్ చెందిన డి టి ఎఫ్ టీం, మహబూబ నగర్ ఏసీ ఎన్ ఫోర్స్‌మెంట్ టీమ్ కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ ఎక్సైజ్ పోలీసులు కలిసి తర్నికల్ తండా, జెపి తండా, రెడ్యాతండా, కల్వకుర్తి టౌన్‌లో ఒకేసారి నాటుసారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో ఐదు కేసులు నమోదు చేశారు. ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. 23 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. 820 లీటర్ల బెల్లం పానకాన్ని నెలపాటు చేశారు. 30 కేజీల అలం (నాటుసారా తయారీకి వినియోగించే) పదార్థాల్ని చేసుకున్నారు. నాటుసారాపై ఒకసారి దాడులు నిర్వహించడం పట్ల మహబూబ్‌నగర్ డిప్యూటి కమిషనర్ ఏ శ్రీనివాసరెడ్డి, ఏ విజయ భాస్కర్‌రెడ్డి, ఎస్టీఎఫ్ ఎక్సైజ్ సూపరిండెంట్ ప్రదీప్‌రావు అభినందించారు.

# అమ్మాయిలను ఈవ్ టీజింగ్ పాల్పడిన వ్యక్తికి జైలు శిక్ష : షీ టీం ఇన్చార్జ్ విజయలక్ష్మి.

నాగర్ కర్నూల్ అక్టోబర్ 19 (అక్షరం న్యూస్ )

బిజినేపల్లి మండలంలోని వెలుగొండ గ్రామానికి చెందిన శివకోటి అనే వ్యక్తికి ఈవ్ టీజింగ్ చేసిన కేసులో సెకండ్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి రామయ్య మూడు రోజుల జైలుశిక్ష తో పాటు 500 జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని నాగర్ కర్నూల్ షీ టీం ఇన్చార్జి విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని రోజులు క్రితం బిజినపల్లి మండలం ఓ గ్రామంలో ఓ యువతీని తరచూ ఫోన్ చేసి వేధిస్తుండగా సదరు యువతీ షీ టీం ను ఆశ్రయించిందని అనంతరం విచారణ జరిపి శివకోటి పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా శిక్ష ఖరారు అయినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మాయిలను ఈవ్ టీజింగ్ చేసే వారికి కఠిన చర్యలు తప్పవని నాగర్కర్నూల్ షీ టీం ఇన్చార్జ్ విజయలక్ష్మి హెచ్చరించారు. ఎవరైనా అమ్మాయిలు వేధింపులకు గురైతే 8712657676 నెంబర్ను సంప్రదించాలని వివరాలు తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుననిఆమె తెలిపారు.

# లోక్ అదాలత్‌లో అధిక కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు.

నాగర్ కర్నూల్ అక్టోబర్ 19(అక్షరం న్యూస్ )




జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకుని డిసెంబర్ నెలలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్‌లో పెద్ద సంఖ్యలో కేసులు రాజీ కుదిరి పరిష్కార మయ్యేలా కృషి చేయాలని జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన, సెషన్స్ జడ్జి డి రాజేష్ బాబు అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ కోర్టు కాంప్లెక్స్‌లో డిసెంబర్ లో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై నిర్వహించిన కోఆర్డినేషన్ సమీక్షా సమావేశంలో జిల్లా న్యాయమూర్తి డి రాజేష్ బాబు మాట్లాడుతూ.

నాగర్ కర్నూలు జిల్లాలోని వివిధ కోర్టుల్లో 13762 కేసులు పెండింగ్లో ఉన్నాయని, అందులో భూ తగాదాలకు సంబంధించి 6236 కేసులు పెండింగ్లో ఉండగా, క్రిమినల్ కేసులకు సంబంధించి 7526 కేసులు పెండింగ్లో ఉన్నాయన్నారు. డిసెంబర్లో నిర్వహించే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగపర్చు కుని ఎన్నో ఏండ్లుగా పరిష్కారం కాని కేసులను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పోలీసు లకు, వివిధ శాఖల అధికారులకు సూచించారు.గత సెప్టెంబర్ 29వ తేదీన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా 20,071 కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు.అదేవిధంగా డిసెంబర్లో నిర్వహించే లోక్ అదాలత్ కు అధిక సంఖ్యలో కక్ష దారులు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. కోర్టుల నుండి సమన్లు అందుకున్న వ్యక్తులను కోర్టులో హాజరుపరిచే బాధ్యత పోలీసులపైనే ఉంటుందని తెలిపారు.కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సబిత మాట్లాడుతూ... పోలీసులు, న్యాయవాదులు అన్ని శాఖల అధికారులు లోక్ అదాలత్‌కు సహకరించాలన్నారు.ప్రతి ఒక్క సామాన్య వ్యక్తికి న్యాయం అందేలా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అదనపు ఎస్పి రామేశ్వర్, ఎక్సైజ్ సూపరిండెంట్ గాయత్రి, న్యాయవాదులు, సీఐలు,ఎస్ఐలు, పీపీలు, పోలీసులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం





- నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 19 : రైతు సంక్షేమమే సర్కారు ధ్యేయంగా, రైతును రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని, ఖరీఫ్ సీజన్ చెందిన వరి ధాన్యం కొన గోళ్ల కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.25వేల కోట్లు సిద్ధం చేసిందని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రఘునాథపల్లి మండలం కంచనపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ అరు గాలం కష్టపడి అన్నదాతలు పండించిన ధాన్యానికి మద్దతు ధరకు మించి రైతులకు లబ్ది చేకూర్చలనే లక్ష్యంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఏ-గ్రేడ్ ధాన్యం క్వింటాళుకు రూ.2320, కామన్ గ్రేడ్ కు రూ.2300 మద్దతు ధర చెల్లించనుండగా, సన్నాలకు మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ చెల్లించనుందన్నారు. రైతుల నుంచి వరి ధాన్యం కొన గోలు చేయడానికి రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ బ్యాంకుల ద్వారా ఇప్పటికే రూ.25వేల కోట్ల రుణాలను తీసుకుని సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 23 లక్షల మంది రైతులకు సబంధించిన రూ.18వేల కోట్ల పంట రుణాలను మాఫీ చేసిందని, రానున్న రోజుల్లో మరో 18 లక్షల మంది రైతులకు రూ.18వేల కోట్ల పంట రుణమాఫీ జరుగబోతుందని అన్నారు. చిన్నచిన్న పొరపాట్ల వల్ల రుణమాఫీ జరగని రైతులకు దీపావళి లోపు మాఫీ అవుతాయని, దేశంలోని 29 రాష్ట్రలలో ఏ రాష్ట్రంలో కుడా కేవలం ఆరు నెలల్లో రూ.18వేల కోట్ల రుణమాఫీ జరిగిన దాఖలాలు లేవని. రుణమాపీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. నియోజకవర్గ సంపూర్ణ అభివృద్దే నా ద్యేయమని అందుకు అందరి సహకారం అవసరమని. అనవసరమైన గ్రూపు రాజకీయాలు, చిన్నపాటి తగాదాలతో అభివృద్ధి కుంటుపడడంతో పాటు ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి మంచి అవకాశాలు వస్తాయని అంతవరకు ఓపికతో వేచి ఉండాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. పదవులు, పథకాలు, పనులు అమ్ముకునే వ్యక్తిని కానని, వ్యక్తుల కోసం కాకుండా ప్రజలకు అవసరమయ్యే వ్యవస్థకోసం అంకిత భావంతో పని చేసే వ్యక్తిత్వం నాదని స్పష్టం చేశారు. కొత్త. పాత అనే తేడా లేకుండా నాయకత్వం కోసం పోటీ పడకుండా ప్రతి ఒక్కరు నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రామరావు నాయక్, డీసీవో రాజేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవిందర్, మాజీ జడ్పీటీసీలు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మారజోడు రాంబాబు, బొల్లం అజయమణికంఠ, తహసీల్దార్ మోహిన్సన్ ముఖ్తబ, నాయకులు కోళ్ల రవిగౌడ్, గాదె రమేష్, రంగోజు ఈశ్వరయ్య, కొలిపాక మల్లేష్, రాపోలు రామ్మూర్తి, ఓరుగంటి మనోహర్, కావటి భాస్కర్, తోటకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల సభ్యులకు పెరటి కోళ్ల పంపిణీ

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), అక్టోబరు 19: మహిళా సంఘాలకు చెందిన 40 మంది సభ్యులకు ఒక్కొక్కరికి 25 పెరటి కోళ్ల చొప్పున 1000 పెరటి కోళ్లను అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ శనివారం పంపిణీ చేశారు. నవ భారతి మండల సమాఖ్య, మండలంలోని మాదారం గ్రామానికి చెందిన ప్రగతి గ్రామైఖ్య సంఘం సభ్యురాలు ఉమ్మగోని రజితఉప్పలయ్య నిర్వహించే పెరటి కోళ్ల యూనిట్ నుండి మహిళా సంఘాల సభ్యులకు పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పి%శీ%కేష్ కుమార్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందడానికి పెరటి కోళ్ల పెంపకం దోహదపడుతుందని, మహిళా సంఘాలు ప్రభుత్వం కల్పించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రయోజనం పొందాలని సూచించారు.



కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపిఎం సారయ్య, సీసీలు సంపత్, రీనావతి, సరోజన, భాగ్యలక్ష్మి, ఉమ, ఎల్లస్వామి, వివోఏలు పద్మ, రాజమౌళి, పావని, విజయ, రాజేశ్వరి, వసంత తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో సాయి సేవ సమితి ముందంజ

**ఎన్టిపిసి ఈ డి కేదారి రంజన్**

..జ్యోతి నగర్ అక్టోబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



గడిచిన 25 సంవత్సరాల నుండి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని పేదలకు అనేక సేవా కార్యక్రమాలు అందిస్తూ సాయి సేవా సమితి ముందంజలో ఉంటుందని రామగుండం ఎన్టిపిసి ఈడీ కేదారి రంజన్ పాండు అన్నారు. శనివారం స్థానిక టిటిఎస్ కాలనీ లోగల సాయి సేవా సమితి 25వ వార్షికోత్సవానికి రంజన్ పాండు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

కొంతమంది ఉద్యోగులు సేవా దృక్పథంతో 25 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసి నాటి నుండి నేటి వరకు నిరంతర సేవా కార్యక్రమాలు అందించడం గొప్ప కార్యక్రమం అని కొనియాడారు, సాయి సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు ప్రతిరోజు ఉచిత వైద్యం అందించడంతోపాటు, కార్మిక వాడల్లోని పేద పిల్లలకు ఉచిత విద్యాబోధన భోజన వసతి తోపాటు మహిళలకు ఉపాధి కార్యక్రమాలు లాంటివి అనేకం చేపడుతూ నిరంతరం సేవలందించడం అభినందనీయమని అన్నారు సాయి సేవ సమితి చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ఎన్టీపీసీ తోడ్పాటుగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి కమిటీ నాయకులు రామదాసు, అశోక్ రెడ్డి, బుర్ర నర్సయ్య, సంజీవరెడ్డి తో పాటు పలు కమిటీ నాయకులు పాల్గొన్నారు

# వచ్చే నెలలో అమ్మవారి బ్రహ్మోత్సవాలు

**ఇప్పటి నుంచే ఏర్పాట్లపై టిటిడి దృష్టి**



తిరుచానూరు,అక్టోబర్19అక్షరం న్యూస్

శ్రీవారి పట్టపురాణి శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు వేళయింది. ఏటా కార్తీక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతాయి. నవంబర్ 28 నుండి డిసెంబర్ 6 వరకు జరిగే శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు తిరుచానూరు ముస్తాబు అవుతోంది. అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ముందస్తు ఏర్పాట్లు చేపట్టిన టిటిడి పనుల్లో నిమగ్నమైంది. ఈ మేరకు బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులతో కలిసి ఏర్పాట్లను టిటిడి జెఈవో వీరబ్రహ్మం పరిశీలించారు. అమ్మవారి ఆలయం, పుష్కరిణి, మాడవీధులు, నవజీవన్ కంటి ఆసుపత్రి సమీపంలోని ఖాళీ స్థలం, ఘంటసాల సర్కిల్, హైస్కూల్ పరిసరాలు, పసుపు మండపం, పూడి రోడ్డు తదితర ప్రాంతాలను జేఈఓ వీరబ్రహ్మం పరిశీలించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు అమ్మవారి మూలమూర్తి దర్శనంతో పాటు వాహన సేవలు వీక్షించేలా టిటిడి లోని అన్ని విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాలలో చివరి రోజైన పంచమి తీర్థం లో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం పూడి రోడ్డు, రేణిగుంట, మార్కెట్ యార్డ్ ప్రాంతాల్లో స్థలాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా భక్తులు సేదతీరేందుకు నవజీవన్ కంటి ఆసుపత్రి, హైస్కూలు, పూడి రోడ్డులోని గోశాల వద్ద జర్మన్ షెడ్లు ఏర్పాటు చేయాల న్నారు. పుష్కరిణిలోకి వెళ్లేందుకు, తిరిగి వచ్చేందుకు తగిన విధంగా గేట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. తమిళనాడు భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు అర్థం అయ్యేలా తమిళ భాషలోనూ సైన్ బోర్డులు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు జేఈఓ వీరబ్రహ్మం. ఇక అమ్మవారి బ్రహ్మోత్సవాలలో భద్రతా పరంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్థానిక పోలీసులతో సమన్వయం చేసు కొని పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు టిటిడి సివిఎస్వో శ్రీధర్ తెలిపారు. పంచమి తీర్థం రోజున భక్తులు సేద తీరేందుకు ఏర్పాటు చేసే షెడ్లలో, క్యూలైన్లు, పుష్కరిణి వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా తిరుమల నుంచి పసుపు ఊరేగింపు మార్గాలను ముందే పరిశీలించి ఆ మార్గంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను టిటిడి సిఈ సత్యనారాయణ, ఎస్ఈ జగదీశ్వర్ రెడ్డి, ఎస్ఈ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లుతో పాటుపలువురు అధికారులు కూడా పర్యవేక్షించారు.

# కక్షసాధింపు కేసులతో మసకబారుతున్న ప్రభ !

హైదరాబాద్ అక్టోబర్ 19 అక్షరం న్యూస్

రాజకీయ అవినీతిపై మోడీ తన పదేళ్ల పాలనలో ఒక్క నేతపైనా కేసును రుజువు చేయించలేక పోయారు. కేవలం విచారణలు, జైళ్లు, బెయిళ్లు లాగా కథ నడుస్తోంది. మొన్నటికి మొన్న ఆప్ నేత సత్యేంద్ర జైన్ దాదాపు రెండేళ్ల తరవాత జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. అంతకుముందు సిసోడియా, కేజ్రీవాల్, కవిత, హేమంత్ సోరెన్ వంటి వారు కూడా బెయిల్‌పై వచ్చారు. ఈ అందరిలో ఒక్కరిపైనా కేసులు రుజువు కాలేదు. దీనినిబట్టి ఇడి, సిబిఐల సమర్థతపైనా అనుమానాలు వస్తున్నాయి. అంతేగాకుండా ఇవన్నీ కూడా కేవలం రాజకీయ కక్షసాధింపు కేసలుగానే ప్రజలు ఆలోచిస్తున్నారు. నిజానికి అవినీతి కేసుల్లో నిక్కచ్చిగా వ్యవహరించడడం లేదు. బెయిల్‌పై ఉన్న జగన్ ఎపిని అడ్డగోలుగా ఐదేళ్లు పాలించి, అక్రమాలకు పాల్పడ్డా కేసులు లేకుండా పోయాయి. కెసిఆర్ కుటుంబం అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డా కనీసం ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. ఇలా నేతల అవినీతిపై ఆరోపణలు చేసింది సాక్షాత్తు ప్రధాని మోడీయే. అయినా అవి విచారణకు నోచుకోలేదు. ఒక్కరు కూడా శిక్షార్హులు కాలేదు. దీనికంతటికీ కేసుల్లో బలం లేకపోవడం లేదా చిత్తశుద్ధి లోపించడం వటంటి కారణాలు కావచ్చు. రాజకీయాల్లో నిజాయితీ ఉండాల్సిందే. అవినీతిని దునుమాడాల్సిందే. నీతిమాలిన పనులు చేయకుండా చూసుకోవాలి. అవినీతికి పాల్పడే నేతలను శిక్షించాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కారాదు. కానీ జరుగుతున్న తంతు చూస్తుంటే.. అందుకు భిన్నంగా ఉంది. రామరాజ్యం పేరుతో..ప్రవచనాలు పలికిన ప్రధాని మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు మాత్రం పూర్తి పక్షపాతంగా ఉంటున్నాయి. కేజ్రీవాల్, సిసిఓడియా, సత్యేంద్ర జైన్, జార్ఖండ్ సిఎం హేమంత్ సోరేన్ లాంటి వారిని వేటాడి వెంటాడి ఇడి వేధించిన తీరుతో ఒరిగిందేమీ లేదు. కేసుల్లో బలం లేకపోవడం, రుజవులు సంపాదించకపోవడం, కేవలం వేధింపు చర్యగానే చూడాలి. అలాగే తెలుగు రాష్ట్రాల్లో అవినీతి ముఖ్యమంత్రులుగా రాజ్యమేలిన కెసిఆర్, జగన్‌లను మాత్రం ఏమీ చేయలేకపోయారు. ఇక్కడ వీరిని ట్రంప్ కార్డుల్లా వాడుకున్నారు. రేపు ఏ అవసరం వస్తుందో అన్న భయంలో కాపాడుకుంటూ వచ్చారు. అయితే అవినీతి, అహంకారానికి పాల్పడిన కెసిఆర్ కుటుంబంపై రంకెలు వేసిన ప్రధాని మోడీ ఆయనపైనా, కూతురు కవితపైనా ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. కవితను అరెస్ట్ చేసి జైలులో పెట్టినా కేసు నిలబడలేదు. దీంతో ప్రజలే తీర్పును ఇచ్చారు. అందుకే ప్రజలు తీర్పు ఇచ్చి అవినీతికి పాల్పడ్డ కెసిఆర్, జగన్‌లను అధికారానికి దూరం చేశారు. ఐదేళ్లపాటు ఎపిలో జగన్ బెయిల్‌పై ఉన్నా మోడీ పట్టించుకోలేదు. కేసులు ఏవీ ఆయనను ఏమీ చేయలేదు. ఇదంతా మోడీ ప్రాపకం వల్లనే అని చెప్పాల్సిన అవసరం లేదు. కానీ జార్ఖండ్‌లో మాత్రం అలా జరగలేదు. మోడీ ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలకు జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ ప్రభుత్వం బలైంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి)ని ప్రయోగించి ఏకంగా ముఖ్యమంత్రినే అరెస్టు చేయించింది. ఢిల్లీ, జార్ఖండ్‌లలో సిఎంలను అరెస్ట్ చేయించి మోడీ చరిత్ర సృష్టించారు. ఈడీ చర్యల కారణంగా దానికి ఉన్న ప్రతిష్ట దిగజారింది. సిబిఐ ప్రతిష్టా దిగజారింది. ఈ రెండు సంస్థలు దర్యాప్తులో పెద్దగా పురోగతి సాధించలేక పోతున్నాయి. ఎపిలో వైఎస్ వివేకనందరెడ్డి హత్య కేసును ఛేదించలేక పోయారు. ఈడీ అధికారుల చర్యల కారణంగా తాము, తమ కుటుంబం బాధపడ్డామనీ, తీవ్రమైన మనో వేదనను ఎదుర్కొన్నామనీ కేసులు ఎదుర్కొన్న నేతలు వ్యాఖ్యానించారు. ఇకపోతే కెసిఆర్, జగన్‌లకు లేని వేధింపులు జార్ఖండ్‌లో సోరేన్‌కు మాత్రమతప్పలేదు. ప్రజలు ఇలాంటి దర్యాప్తులపై ఆలోచించాలి. గతంలో అసోం సిఎం హిమంత్ బిశ్వశర్మ కూడా ఇలాగే ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బిజెపిలో చేరాక అవినీతి కేసులు మాయమయ్యాయి. తాజాగా సిబిఐ, ఈడీ, బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకత వస్తోంది. . నిజానికి కుంభకో ణాలకు, అవినీతికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా శిక్షకు గురి కావాల్సిందే. కానీ కొందరిని మాత్రమే టార్గెట్ కావడం...కేవలం ఎన్‌డిఎ గూటిలో లేని వారికే వేధింపులు రావడం గమనించవచ్చు. రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల నేతలు చేస్తున్న అవినీతిపై చర్యలు తీసుకోవాల్సిందే. అప్పులకుప్పగా చేసి,దివాళా తీయించిన తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ విషయంలో మోడీ ప్రేమ చూపడం సరికాదు. ఢిల్లీ మద్యం స్కామ్‌లో ఉన్న వారినెవరినీ వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలో జరిగిన ఎన్నికల సభల్లో ప్రకటించారు. లిక్కర్ స్కాంలో ఫోన్లు మార్చి డబ్బు తీసుకున్న బీఆర్ఎస్ నేతలు కూడా జైలుకు వెళ్లే సమయం తప్పకుండా వస్తుందని హెచ్చరించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. ఎందుకంటే కవిత జైలుకు వెళ్లడం, బెయిల్‌పై రావడం తప్ప దర్యాప్తులో పురోగతి లేదు. ఈ దేశంలో ఎవరైనా నేరం చేస్తే శిక్ష పడేలా చేసే హక్కు న్యాయస్థానాలకే కాని ప్రభుత్వాలకు ఉండదు. ఢిల్లీ మద్యం స్కామ్ ఇప్పటికే సుప్రీంకోర్టు విచారణలో ఉన్నది. మనీలాండరింగ్ చట్టాన్ని నిర్విచక్షణగా అమలు చేయడం పట్ల సుప్రీంకోర్టు ఇప్పటికే అనేక అభ్యంతరాలను వ్యక్తం చేసింది. అయినప్పటికీ ప్రధానమంత్రి స్వయంగా తాను రాజకీయ ప్రత్యర్థులను శిక్షిస్తానని బహిరంగ సభల్లో ప్రకటించారు. అవినీతిపరులను జైలుకు పంపిస్తామని ప్రకటించిన మోదీ ప్రాజెక్టుల్లో అవినీతి, నిరుద్యోగం, ధరణి పేరిట అక్రమాలు, ఫామ్ హౌజ్‌లో విశ్రమించడం, మూఢ నమ్మకాలు వంటి అనేక అంశాలను తెలంగాణలో నాటి సిఎం కెసిఆర్ విషయంలో ప్రస్తావించారు. కానీ ఒక్కటంటే ఒక్క చర్య తీసుకోలేదు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనన్న ప్రచారం ఇప్పటికీ సాగుతోంది. ఇలా రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేయడం సరికాదు. ఇప్పటికైనా సిబిఐ,ఇడిలను పటిష్టం చేయాలి. రాజకీయాలకు దూరంగా స్వతంత్రంగా అవి పనిచేసుకునేలా చేయాలి. అప్పుడే అవినీతి నేతలకు వణుకు పుడుతుంది.

# ప్రమాదాల్లో బలవుతున్న అమాయక ప్రజలు

హైదరాబాద్,అక్టోబర్19(అక్షరం న్యూస్

రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు అనేక చర్యలు తీసుకుంటున్న ప్పటికీ ఫలితం లేకుండా పోతోంది. నిత్యం రహదారులు నెత్తురోడుతున్నాయి. దీనికితోడు ట్రాఫిక్ ఫ్రీగా నగరం లేకుండా పోయింది. రాంగ్ రూట్ డ్రైవింగ్ సాగుతోంది. ఇకపోతే వరుసగా జరుగుతున్న ప్రమాదాలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వాహనాలతో ఢీకొట్టి ఆపై ఆపకుండా పరారవుతున్న ఘటనలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఈ కారణంగా అనేక మంది అమాయక ప్రజలు బలవుతున్న పరిస్థితి. ప్రమాద దృశ్యాలు సీసీ టీవీ ఫుటేజ్‌లో రికార్డ్ అవుతున్నాయి. అయినా వాహనదారుల్లో మార్పు రావడం లేదు. ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నా..పట్టించుకోవడం లేదు.

# మోడీ విధానాలే కాంగ్రెస్‌కు రక్ష

- **పార్లమెంట్ ఎన్నికల నుంచి గుణపాఠం నేర్వని బిజెపి**
- **ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా ప్రాంతీయపార్టీలు**

న్యూఢిల్లీ,అక్టోబర్19( అక్షరం న్యూస్

మోడీ తీసుకున్న కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాం పేలవంగా మారింది. ప్రజలు మోడీ పిలుపునకు పెద్దగా స్పందించడం లేదు. అందుకే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించారు. కేవలం మోడీ హామీలు నినాదాలుగా మారుతున్నాయి. విధానాలు అటకెక్కుతున్నాయి. బిజెపి కన్నా కాంగ్రెస్ మేలన్న వాదన మెల్లగా బలోపేతం అవుతోంది. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా బిజెపి గెలిచింది. దీంతో ఎన్‌డిఎ మిత్రపక్షాల అండతో మోడీ గద్దెనెక్కారు. ఇప్పటికీ మోడీ తన విధానాలు మార్చుకోవడం లేదు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలు తేడా వస్తే మోడీని గద్దె దింపడానికి వెనకాడరు. మరోవైపు ప్రాంతీయ పార్టీలకు దర్యాప్తు సంస్థల పనితీరు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. జార్ఖండ్, ఢిల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఈ రెండు రాష్ట్రాల్లో అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. నిజానికి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బతీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలిగారు.తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహ ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడింది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి



ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. లేదా ప్రాంతీయ పార్టీలె కాంగ్రెస్ గొడుగు కింద బలంగా మారుతాయి. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందువల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. లోక్‌సభ ఎన్నికలకోసం మోదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశమవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 9 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి, జనసేన కారణంగా బిజెపి నిలదొక్కుకో గలిగింది. సొంతంగా ఇప్పుడు పోటీ చేసినా ఆ పార్టీకి ఒక్కసీటు కూడా రాదు. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని

బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది. తాజాగా జార్ఖండ్‌లో కూడా హేమంత్ సోరెన్‌ను వెంటాడుతోంది. దేశంలో అనేక చిన్నా చితక, ఉప ప్రాంతీయ పార్టీలు మోదీ భయంతో బీజేపీతో చేతులు కలపక తప్పడం లేదు. అయితే ప్రజల ఆకాంక్షలకోసం ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయో అవి ఆ ఆకాంక్షలను విస్మరించి అధికారాన్ని కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీత అవినీతికి పాల్పడ్డాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్

వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల స్వయం కృతాపరాధాలే అని చెప్పుకోవాల్సిందే. ఈ క్రమంలో బిజెపి తన విధానాలు మార్చుకుంటే తప్ప మరింతగా నిలబడలేదు. ప్రజల్లో ఆందరణ పొందలేదు.

# నిజామాబాద్ జిల్లాలో దారుణం

**మహిళను ఆటోలో ఎక్కించుకుని అత్యాచారం**

నిజామాబాద్,అక్టోబర్19(అక్షరం న్యూస్

నిజామాబాద్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఓ మహిళపై నలుగురు దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆటోలో మహిళను ఎక్కించుకుని తీసుకెళ్లి వారు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారు. శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా.. శనివారం ఉదయం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం రాత్రి ఒంటరిగా ఉన్న మహిళను పలువురు వ్యక్తులు ఆటోలో నిజామాబాద్ బస్టాండ్ వద్ద ఎక్కించుకున్నారు. అక్కడి నుంచి డిచ్‌పల్లి ప్రాంతానికి తీసుకువెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డారు. అనంతరం బాధితురాలు నగరానికి చేరుకుని శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని ఒకటో పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ అఘాయిత్యానికి పాల్పడిన వారు డిచ్‌పల్లికి చెందిన వారిగా పోలీసులు అనుమానిస్తున్నారు. బాధిత మహిళను వెంటబెట్టుకుని ఘటనాస్థలికి తీసుకెళ్లి పోలీసులు పరిశీలించారు. బస్‌స్టాండ్ వద్ద ఆటోకు సంబందించిన వీడియో ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

# చెరువులోకి దూసుకెళ్లిన డ్రైవింగ్ కారు

**స్థానికుల సాయంతో ఇద్దరూ క్షేమం**

జనగామ,అక్టోబర్19అక్షరం న్యూస్

ఓ వ్యక్తి డ్రైవింగ్ నేర్చుకుంటుండగా కారు చెరువులోకి దూసుకెళ్లింది. డ్రైవింగ్ నేర్చుకుంటున్న వ్యక్తి, నేర్పుతున్న వ్యక్తి ఇద్దరూ కారులోనే చిక్కుకుపోయారు. స్థానికులు గమనించి వారికి సాయం చేయడంతో ఇద్దరూ సురక్షితంగా ఈదుకుంటూ బయటికి వచ్చారు. జనగామ పట్టణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. జనగామలోని బతుకమ్మ కుంట పక్కన ఉన్న గ్రౌండ్‌లో ఓ వ్యక్తి మరో వ్యక్తికి కారు డ్రైవింగ్ నేర్పుతున్నాడు. ఈ క్రమంలో అయోమయానికి గురైన ట్రెయినీ డ్రైవర్ కారు బ్రేక్‌కు బదులుగా యాక్సిలేటర్ తొక్కాడు. దాంతో కారు చెరువులోకి దూసుకెళ్లింది. ఇది గమనించిన స్థానికులు డోర్ లాక్ తీసి ఈదుకుంటూ రండి అని సూచించగా లాక్ రాలేదు. దాంతో విండోలోంచి దూకి ఈదుకుంటూ ఒడ్డుకు చేరారు. కారు ఇంకాస్త లోపలికి వెళ్లి ఉంటే ఇద్దరి ప్రాణాలు పోయేవి. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609